# క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption

15 ANNIVERSARY

హైదరాబాద్
13-5-2025
వెల: రూ.5/-
పేజీలు: 10+10
సంపుటి:16
సంచిక: 40

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD


# ఖబర్దార్ పాక్... చీల్చి చెండాడుతాం

- ఉగ్రవాదులను ఉసిగొల్పితే చావుదెబ్బ కొడతాం
- ఉగ్రవాదుల మాటున అణు బెదిరింపులను సహించం
- మాతో చర్చలంటూ సాగితే..ఉగ్రవాదం..పివోకే పైనే
- ఇందులో మూడో వ్యక్తి జోక్యాన్ని కూడా సహించం
- నీళ్లూ..రక్తం కలిసి ఒకేచోట పారలేవు
- ఉగ్రవాదంతో వాణిజ్యం కలిసి సాగలేదు
- ఆపరేషన్ సిందూర్ విజయవంతం
- పాక్‌లో ఉగ్రవాదులను చావుదెబ్బకొట్టాం
- ఉగ్రతండాలను తుదముట్టించాం
- ఉగ్రవాదులకు అండగా నిలిస్తే...ఇలాగే సమాధానం ఇస్తాం
- త్రివిధ దళాలు ఎప్పుడూ దాడులకు సిద్ధమే
- మన సైనిక శక్తిని చాటిన దళాలకు సెల్యూట్
- మనసత్తా ఏమిటో ప్రపంచం కూడా చూసింది
- జాతిని ఉద్దేశించి ప్రధాని మోడీ ఉద్వేగ పూరిత ప్రసంగం



న్యూఢిల్లీ, (క్రైమ్ మిర్రర్): పాకిస్తాన్ కాచుకో..ఇకముందు ఎలాంటి పిచ్చి వేషాలు వేసినా నామరూపాల్లేకుండా తుదముట్టిస్తామని ప్రధాని మోడీ హెచ్చరించారు. ఆపరేషన్ సింధూర్‌ను తాత్కాలికంగానే పక్కన పెట్టాం..పూర్తిగా ఆపేయలేదని, ఎలాంటి టెర్రర్ అటాక్ జరిగినా ఇక దానిని యుద్ధంగానే పరిగణిస్తామని ప్రధాని మోడీ ఘాటుగా హెచ్చరించారు. ఆపరేషన్ సిందూర్ ద్వారా పాక్ భూభాగంలో టెర్రరిస్ట్ క్యాంపులను ధ్వంసం చేశామని ప్రకటించారు. అలాగే మన సత్తా ఏమిటో ప్రపంచానికి, ముఖ్యంగా పాకిస్థాన్‌కు చాటాని అన్నారు.

- మిగతా 2వ పేజీలో



# రేవంత్ ఒంటరి వాడా..?

## సీఎం పై విపక్ష నేతల మాటల తూటాలు. అయినా నోరు మెదపని మంత్రులు.

- సీనియర్ నాయకులు సైతం అదే బాటలో...
- ప్రతి పక్షాల విమర్శలకు సీఎం ఒక్కడే కౌంటర్ ఇవ్వాలా... ?
- మంత్రుల్లో, ఎమ్మెల్యేల్లో మొదట్లో ఉన్న దూకుడు ఇప్పుడేదీ... ?
- రేవంత్ పై చేస్తున్న విమర్శలు ప్రభుత్వం పై చేస్తున్నట్లు కాదా... ?
- ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్న రాజకీయ పరిశీలకులు.

తెలంగాణ బ్యూరో, క్రైమ్ మిర్రర్

రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఒంటరిని చేసే కుట్ర జరుగుతోందా... ? అంటే అవుననే రాజకీయ పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు. ప్రభుత్వం ఏర్పాటైన తొలి నాళ్లలో ఏ ఒక్క ప్రతిపక్ష నాయకుడు కాంగ్రెస్ పార్టీ పై గానీ, సీఎం రేవంత్ రెడ్డిపై గానీ విమర్శలు చేస్తే అందుకు మంత్రులు, ఎమ్మెల్యేలంతా సదరు ప్రతిపక్ష నాయకులకు స్ట్రాంగ్ కౌంటర్లు ఇస్తూ సీఎం ను వెనకేసుకొచ్చిన సందర్భాలు అనేకమనే చెప్పాలి. కానీ ఇప్పుడు మాత్రం సీన్ రివర్స్ అయినట్లుగా కనిపిస్తుంది.

బీఆర్ఎస్ ముఖ్య నేతలు కేటీఆర్, హరీష్ రావు, కల్వకుంట్ల కవిత, బీజేపీ నేతలు బండి సంజయ్, కిషన్ రెడ్డి, ఏలేటి మహేశ్వర్ రెడ్డి తదితరులు సీఎం రేవంత్ రెడ్డిని లక్ష్యంగా చేసుకుని సూటిపోటి మాటలతో దాడి చేస్తున్నారు. కొన్ని సందర్భాల్లో హద్దులు దాటి మరీ పరుష పదజాలంతో విరుచుకుపడుతున్నారు. ఇటు సోషల్ మీడియాలో అటు ప్రచార ప్రసార సాధనాల్లో

- మిగతా 2వ పేజీలో



10లో

# వీరుడి వీడ్కోలు

- టెస్టులకు రిటైర్మెంట్ ప్రకటించిన కోహ్లీ..
- ఇంగ్లండ్ సిరీస్‌కు ముందే ప్రకటన
- అభిమానులకు అనూహ్య షాక్



3లో

# తెలంగాణ అప్పులపై శ్వేతపత్రం విడుదల చేయాలి

- టీజీఐఐసీని పబ్లిక్ లిమిటెడ్ కంపెనీగా మారుస్తూ రహస్య జీవో
- లక్షా 75 వేల ఎకరాలను కుదవ బెట్టే యత్నంలో సిఎం
- మీడియా సమావేశంలో కవిత సంచలన వ్యాఖ్యలు

# తెలంగాణలో పెట్టుబడుల వెల్లువ

- ఏడాదిన్నరలో 3లక్షల కోట్ల పెట్టుబడుల
- లక్ష వరకు ఉద్యోగావకాశాల కల్పన
- ఐటి కంపెనీ ప్రారంభోత్సవంతో సిఎం రేవంత్

హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్): తాము అధికారం చేపట్టిన తరవాత తెలంగాణకు 3లక్షల కోట్ల పెట్టుబడులు సాధించామని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. అలాగే ఐటి తదితరరంగాల్లో

# ఇందిరాగాంధీ లాగా పాక్‌ను కట్టడి చేయలేక పోయారు

- పోరాటం కార్యరూపం దాల్చకుండానే కాల్పుల వవిరమణ
- ఒక్క ట్వీట్‌తో సైన్యాన్నికట్టి పడేస్తే ఎలా: మంత్రి పొన్నం



2లో

సిద్దిపేట,(క్రైమ్ మిర్రర్): మన సైనికులు చేసిన పోరాటం ఎటువంటి కార్యరూపం దాల్చక ముందే..ఏకపక్షంగా ప్రభుత్వం కాల్పుల విరమణ ప్రకటించిందని సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ లో

# బిఆర్ఎస్,బిజెపిలు రెండూ ఒక్కటే



- ఒకరి స్క్రిప్టు మరొకరు చదువుతారు
- వారికి ప్రజల పట్ల చిత్తశుద్ది లేదు
- మంత్రి పొంగులేటి ఘాటు విమర్శలు

ఖమ్మం, (క్రైమ్ మిర్రర్): బిజెపి, బిఆర్ఎస్ రెండు పార్టీలు ఒక్కటేనని, లోపాయకారిగా వారి వ్యవహారాలు ఉంటాయని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఒకరి స్క్రిప్టును మరొకరు చదువుతారని అన్నారు. జిల్లా అభివృద్ధిలో తాము చేపట్టిన కార్యక్రమాల గురించి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రస్తావిస్తూ, బీజేపీ-బీఆర్ఎస్ పార్టీలపై తీవ్రమైన విమర్శలు చేశారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు ఒక్కటేనని అన్నారు. ఒకరు స్క్రిప్ట్ రాస్తే మరొకరు మాట్లాడతారని ఆయన ఆరోపించారు.

- మిగతా 2వ పేజీలో



# సిఎం రేవంత్‌పై ఈటెల అనుచిత వ్యాఖ్యలు


- మండిపడ్డ పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్
- భాషను మార్చుకోవాలసి సూచన

హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్): మల్కాజ్‌గిరి బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ దిగజారి మాట్లాడుతున్నారని

8లో

# నకిలీ మద్యంతో రాష్ట్రంలో పెరిగిన జబ్బులు

- కాలేయ, కిడ్నీ వ్యాధులు గుర్తింపు
- నకిలీ మద్యం తయారీకి జగన్ అనుమతి
- నర్సుల దినోత్సవంలో మంత్రి సత్యాకుమార్ యాదవ్



విజయవాడ, (క్రైమ్ మిర్రర్): మద్యం కుంభకోణం ద్వారా ప్రపంచం విస్తుపోయేలా వైకాపా నేతలు అవినీతికి పాల్పడ్డారని వైద్యారోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆరోపించారు. ముఖ్యమంత్రే స్వయంగా డిస్టిలరీలు పెట్టడం, సొంత బ్రాండ్లు తయారు చేయించడం లాంటి విడ్డూరం ప్రపంచంలో ఎక్కడా చూడలేదన్నారు. మద్యం కుంభకోణంలో రూ.వేల కోట్ల అవినీతి జరిగిందని చెప్పారు. అంతర్జాతీయ నర్సుల దినోత్సవం సందర్భంగా విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో నిర్వహించిన సదస్సులో సత్యకుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

9లో

# ఆనాడు ఇందిర ఎవరి ఒత్తిళ్లకు తలొగ్గలేదు

- ఆమె అపరకాళిక అని వాజ్‌పేయ్ పొగిడారు
- కాంగ్రెస్ వర్కింగ్ ప్రసిడెంట్ జగ్గారెడ్డి

హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):ప్రస్తుతం భారత్- పాకిస్తాన్ యుద్ధంపై చర్చ కంటే ఎక్కువ ఇందిరా గాంధీ ఉన్నప్పుడు జరిగిన యుద్ధం గురించే

2లో



# నేడు పాలిసెట్ ప్రవేశ పరీక్ష

## నిముషం ఆలస్యం అయినా అనుమతి లేదు

హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్): రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాలిటెక్నిక్ కళాశాలల్లో ఇంజనీరింగ్, వ్యవసాయ, ఉద్యానవన, వెటర్నరీ డిప్లొమా కోర్సుల్లో ప్రవేశాలకు మంగళవారం పాలిసెట్ ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నారు.

## తెలంగాణలో పెట్టుబడుల వెల్లువ

(మొదటి పేజీ తరువాయి)

లక్ష ఉద్యోగాల కల్పనకు అవకాశాలు కల్పించామన్నారు. సాఫ్ట్‌వేర్, లైఫ్‌సైన్సెస్ రంగాల్లో హైదరాబాద్ జీసీసీ హబ్‌గా మారిందని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లోని నానక్‌రామ్‌గూడలో సొనాటా సాఫ్ట్‌వేర్ సంస్థను ముఖ్యమంత్రి రేవంత్ ప్రారంభించి మాట్లాడారు. ఏఐరెడీ డేటా సెంటర్లు, తయారీ రంగాలకు హైదరాబాద్ కేంద్రంగా మారిందన్నారు. కొత్తగా రూ.3 లక్షల కోట్ల పెట్టుబడులు, లక్షకు పైగా ఉద్యోగాలు సృష్టించినట్లు చెప్పారు. మరిన్ని ప్రపంచ స్థాయి కార్యక్రమాలను నిర్వహించాలని ప్రభుత్వం యోచిస్తోందని అన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి, పెట్టుబడులు, ఉద్యోగాల కల్పన, సంక్షేమం సమతుల్యంగా సాగుతున్నాయని వివరించారు. ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థగా ఎదగడంలో అందరి సహకారం కోరుతున్నామన్నారు. ఈ సందర్భంగా సొనాటా సాఫ్ట్‌వేర్ సంస్థ యాజమాన్యం, ఉద్యోగులు అందరికీ శుభాభినందనలు తెలిపారు. సొనాటా సాఫ్ట్‌వేర్ అత్యాధునిక పర్యావరణ వ్యవస్థలను రూపొందించడం గర్వకారణమన్నారు. మైక్రోసాఫ్ట్, కాగ్నిజెంట్, టెక్, ఇన్ఫోసిస్, విప్రో వంటి ఐటీ- దిగ్గజాలు తమ క్యాంపస్‌లను విస్తరిస్తున్నాయని అన్నారు. తెలంగాణ ప్రజా ప్రభుత్వం రైతులు, మహిళలు, యువత, విద్యార్థులు, సీనియర్ సిటిజన్ల సంక్షేమం కోసం పనిచేస్తూనే.... పరిశ్రమలకు మద్దతు ఇస్తూ ఆర్థిక వ్యవస్థను అభివృద్ధి చేస్తోందన్నారు. డిసెంబర్ 2023 నుంచి ఇప్పటి వరకు రాష్ట్రానికి కొత్తగా రూ. 3 లక్షల కోట్ల పెట్టుబడులు, 1 లక్షకు పైగా ఉద్యోగాలు సృష్టించామని 2025లో దావోస్‌లో తెలంగాణ రూ. 1.78 లక్షల కోట్ల పెట్టుబడులు రాబట్టి నంబర్ 1 రాష్ట్రంగా నిలిచిందని చెప్పారు. దేశీయంగా, అంతర్జాతీయంగా పెట్టు-బడుల ఆకర్షణలో అగ్రస్థానంలో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, మంత్రి శ్రీధర్‌బాబు పాల్గొన్నారు.

## ఇందిరాగాంధీ లాగా పాక్‌ను కట్టడి చేయలేక పోయారు

(మొదటి పేజీ తరువాయి)

మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఇక్కడ మీడియాతో మాట్లాడుతూ.. ముక్తకంఠంతో సైన్యానికి దేశం మొత్తం సంఘీభావం తెలిపినా, కేంద్ర ప్రభుత్వం పోరాటం ఆపివేయడం తీవ్రంగా కలిచివేసింది అన్నారు. ఒక్క ట్విట్టర్ తో దేశ సార్వభౌమత్వాన్ని ప్రశ్నార్థకంగా ప్రధాని మోడీ మిగిల్చారు.. ఇందిరాగాంధీలా దాయాది దేశాన్నీ కట్టడి చెయ్యలేక పోయారు అని సెటైర్లు వేశారు. అనాడు చిన్న చిన్న ఘటనలు జరిగితే.. అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్ ను ప్రశ్నించిన మోడీ.. ఇప్పుడు చేసింది ఏంటని పొన్నం ప్రభాకర్ అడిగారు.అయితే, కేంద్ర ప్రభుత్వం చర్యలకు దేశ ప్రజలు, కాంగ్రెస్ అధిష్టానం అన్ని రకాలుగా మద్దతు ఇస్తామంటే, ట్విట్టర్ పోస్టుకు స్పందించడం అందరిని కలిచి వేసిందన్నారు. ఇక, యుద్ధ విరమణ ఎందుకు జరిగిందో పార్లమెంట్ వేదికగా చర్చలు జరగాలని రాహుల్ గాంధీ, మల్లికార్జున్ ఖర్గే కోరుతున్నారు.. చర్చలు లేకుండా ఒక ట్విట్టర్ పోస్టుతో యుద్ధ విరమణ ఎందుకు చేయాల్సి వచ్చిందో ప్రధాని మోడీ వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇక, అసదుద్దీన్ ఒవైసీ, ఎంఐఎం వాళ్ళు కూడా పాకిస్తాన్ పై చేసే దాడులకు మద్దతిస్తే, విరమణ చేసే పరిస్థితి ఎందుకు వచ్చింది అన్నారు. ఎందుకు పోరాటాన్ని అపారాని దేశ వ్యాప్తంగా చర్చ కొనసాగుతుంది.. ఒక భారతదేశ పౌరుడిగా నేను ప్రధానినీ ప్రశ్నిస్తున్నాను అని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

## బిఆర్ఎస్,బిజెపిలు రెండూ ఒక్కటే

(మొదటి పేజీ తరువాయి)

ప్రతిపక్ష పాత్ర పోషించడంలో తప్పులేదు. కానీ విమర్శలు చేస్తే వాటికి నిజాయితీ ఉండాలి. ప్రజలు అన్నం తినలేదన్నట్టు- బిల్డప్ ఇవ్వడం తప్ప మరొకటి కాదని స్పష్టం చేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంపై నిప్పులు చెరిగిన మంత్రి.. సీతారామ ప్రాజెక్టుకు కరెంట్ కూడా ఇవ్వలేని స్థితిలో ఉండే ప్రభుత్వం ప్రజల అవసరాలపై ఎంత చిత్తశుద్ధితో పని చేసిందో చెప్పకనే చెప్పిందని అన్నారు. భూమికి బదులుగా భూమి ఇవ్వాలన్నదే ప్రభుత్వ ఉద్దేశ్యమని, కానీ తాత్కాలికంగా నగదు రూపంలో సాయం అందిస్తున్నామన్నారు మంత్రి పొంగులేటి. రెండు మూడు రోజుల్లో అందరికీ సాయం అందుతుంది. స్థలాలు పోతున్న వారికి పరిహారం ఇచ్చేలా ఏర్పాట్లు- చేస్తున్నామని తెలిపారు. ఆర్థిక పరిస్థితి బలహీనంగానే ఉన్నా, సుమారు రూ.680 కోట్లతో 16-17 కిలోమీటర్ల రి-టైనింగ్ వాల్ నిర్మిస్తున్నామని ఆయన వెల్లడించారు. ఇప్పటికే 9 కిలోమీటర్ల పనులు మొదలయ్యాయి. రెండు పక్కల డ్రెయిన్, బీటీ- రోడ్ కూడా నిర్మిస్తున్నారు అని అన్నారు. గత ఆగస్టులో మున్నేరు వాగు పరివాహక ప్రాంతాల్లో వేలాది కుటు-ంబాలు వరదల్లో ఇబ్బంది పడ్డాయని, సీఎం రేవంత్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, నేను, భట్టి విక్రమార్క కలిసి ఐదు ఆరు రోజులు అక్కడే పర్యవేక్షించామన్నారు. ఈ ప్రభుత్వం, గత ప్రభుత్వాలాగా జీవో ఇవ్వడంలో కాదు.. పనులు మొదలు పెట్టడంలో నిబద్ధత చూపుతోంది అన్నారు. ఇల్లు కోల్పోయిన పేదలకు స్థలాలు, ఇళ్లు అందిస్తాం. ఇరిగేషన్ భూములు ఉన్నవారు వాటిని ఇవ్వాలి. ప్రభుత్వంలో ఉద్యోగులు కూడా మా కుటుంబ సభ్యులేనని అన్నారు. సమస్యలను ఒప్పుకోకుండా ఎదుర్కోవడం సరైన పద్ధతి కాదు అని వ్యాఖ్యానించారు.

## ఆనాడు ఇందిర ఎవరి ఒత్తిళ్లకు తలొగ్గలేదు

(మొదటి పేజీ తరువాయి)

ఎక్కువగా మాట్లాడుతున్నారని టీ-పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి తెలిపారు. 1971లో భారత్- పాక్ మధ్య భయంకర యుద్ధం జరిగింది.. అప్పుడు ప్రధాని ఇందిరమ్మ తీసుకున్న నిర్ణయాలు.. ధైర్యాన్ని యావత్ ప్రపంచం మెచ్చుకుంది.. ఇందిరా గాంధీ యుద్ధం చేసే సమయంలో కూడా ప్రతిపక్షంతో కూడా విమర్శలు రాకుండా చేశారని పేర్కొన్నారు. ఈ మధ్య జరగుతున్న పాకిస్తాన్- ఇండియా మధ్య యుద్ధంతో ఇందిరా గాంధీ జ్ఞాపకం వచ్చిందన్నారు. రాజకీయాలకు అతీతంగా ఇందిరమ్మ నిర్ణయాలపై ఇప్పుడు చర్చ జరుగుతుంది అని జగ్గారెడ్డి తెలిపారు. అయితే, అమెరికా అప్పట్లో కూడా యుద్ధం ఆపాలని చూసింది.. కానీ ఇందిరాగాంధీ ఊరుకోలేదని జగ్గారెడ్డి పేర్కొన్నారు. భారతదేశ ప్రజల నిర్ణయంలో తలదూర్చొద్దని బాహాటంగానే చెప్పారు.. తప్పని పరిస్థితిలో పాకిస్తాన్ ప్రధాని తల వంచారని గుర్తు చేసుకున్నారు. ఇక, అప్పుడు ఇందిరమ్మను అటల్ బిహార్ వాజ్ పాయ్.. అపర కాళీ అని ప్రశంసించారు.. పార్లమెంట్ లో రాజకీయాలకు అతీతంగా వాజ్ పాయి ఇందిరా గాంధీని పొగిడారు అని చెప్పుకొచ్చారు. కులం, మతం కాదు.. అందరూ ఆమెను అభినందించారని చెప్పుకొచ్చారు. ఇందిరా గాంధీ వస్తున్నారంటే.. మూడు రోజుల ముందే సభ పెట్టే స్థలంలో ప్రజలు ఉండే వారు.. నేను చిన్నగా ఉన్నప్పుడు ఆర్ఎస్ఎస్ శాఖకి పోయేవాడ్ని.. మా ఇంట్లో మా అమ్మ దుర్గామాత ఫోటో పక్కన ఇందిరా గాంధీ ఫోటో పెట్టి పూజించేది అన్నారు. గొప్ప కోసం కాదు.. నిజాలు కాబట్టి చెప్తున్నాను అని

# రేవంత్ ఒంటరి వాడా...?

(మొదటి పేజీ తరువాయి)

ఎగతాళి మాటలు సంధిస్తున్నా... ఏ ఒక్క మంత్రి కూడా ధీటుగా తిప్పి కొట్టేందుకు ప్రయత్నం చేయకపోవడం రాజకీయంగా ఆసక్తి రేపుతోంది. దీని వెనుక సీఎం రేవంత్ రెడ్డిని ఒంటరిని చేసే కుట్ర జరుగుతోందని రాజకీయ వర్గాల్లో టాక్ వినిపిస్తోంది. ఇద్దరు ముగ్గురు కాంగ్రెస్ నాయకులు ఘాటుగా స్పందిస్తున్నా... అవి ప్రజల్లోకి వెళ్లడం లేదు. కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరిన కొత్తలో ప్రతిపక్ష నాయకులు విమర్శలు చేస్తే మంత్రులు ఒంటి కాలిపై లేచి ప్రతి విమర్శలు చేసేవారు. కానీ ఇప్పుడా తెగువ ఏ ఒక్క మంత్రి లో కన్పించడం లేదన్న అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. తిట్టేది మమ్మల్ని కాదు కదా... సీఎం రేవంత్ రెడ్డిని కదా అనే నిర్లక్ష్య ధోరణి పలువురు మంత్రుల్లో కనిపిస్తున్నదనే వాదనలు వినిపిస్తున్నాయి. తిట్లు పడుతున్న రేవంత్ రెడ్డే నోరు పెంచుకోవాలన్న విధంగా వారి వ్యవహారం కనిపిస్తుందని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు.

### మంత్రుల మౌనం వెనుక మర్మమేమిటి... ?

తెలంగాణ ప్రభుత్వంలో మంత్రి పదవులు ఇచ్చి, కీలకమైన శాఖలు ఇచ్చినా వాటిపై పట్టు పెంచుకునే ప్రయత్నం చేయడం లేదు సదరు మంత్రులు. తమ సీనియార్టీని గుర్తించి ఇచ్చారని కొందరు, నమ్ముకున్నందుకు పదవులు వచ్చాయని కొందరు ఇలా ఎవరికివారు తమ అర్హత మేరకే మంత్రి పదవులు వచ్చాయని ఊహించుకుంటున్నారు. కానీ సీఎం రేవంత్ రెడ్డి అంగీకారంతో తమకు పదవులు వచ్చాయని మెజారిటీ మంత్రులు అనుకోవడం లేదు అని ఒక సీనియర్ జర్నలిస్టు వ్యాఖ్యానించారు. మంత్రుల నిర్లిప్తత , మొక్కుబడిగా ప్రతిస్పందిచడాన్ని ప్రధాన ప్రతిపక్ష నాయకులు అలుసుగా తీసుకొని సీఎం రేవంత్ పై వ్యక్తిగత దూషణలకు దిగుతున్నారని ఆయన అన్నారు. " ఇకనుంచి కేసీఆర్ ను దూషిస్తే నీ నాలుక చీరేసే రోజు వస్తుంది "... తప్పక గుర్తుపెట్టుకో అని సీఎం రేవంత్ రెడ్డిని ఉద్దేశించి ఇటీవల బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్... ఎమ్మెల్యే కేటీఆర్ పరుషంగా విమర్శించారు. అలాగే " సర్కార్ నడపలేని సన్నాసి ", " యాక్సిడెంటల్ సీఎం ", " పేమెంట్ కోటాలో పదవి దక్కడంతో కళ్ళు నెత్తికెక్కాయనే " విమర్శలు మొదలుకొని... " మందికి పుట్టిన బిడ్డను మా బిడ్డ అని చెప్పుకునే బాపతు ", " తను చనిపోయే నాటికి తనమీద బీజేపీ జండా ఉంటుందని ప్రధాని నరేంద్ర మోడీకి రేవంత్ మాట ఇచ్చారు " అంటూ కేటీఆర్ రెచ్చిపోయారు. " నేను మంత్రి అయిన రోజు నా కారు ముందు డాన్స్ చేసినోడివి " , " బీఆర్ఎస్ పొత్తుతోనే ఎమ్మెల్యే అయ్యావు "... అంటూ మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు తీవ్రస్థాయిలో



విమర్శిస్తున్నారు. " రేవంత్ రెడ్డి ఆర్ఎస్ఎస్ సీఎం " అని... ప్రధాని మోదీ డైరెక్షన్లో పనిచేస్తున్నారంటూ... తానేమి తక్కువ కాదన్న రీతిలో కేసీఆర్ పుత్రిక, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తిట్ల దండకం అందుకున్నారు. ఇక్కడ ఒకటి గమనిస్తే... కాంగ్రెస్ ప్రభుత్వం లోని ఇతరుల కంటే ఒక రేవంత్ రెడ్డి నే టార్గెట్ చేస్తున్నారని స్పష్టమవుతోందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

### పార్టీలోనూ... ప్రభుత్వంలోనూ రేవంత్ టార్గెట్ !

పీసీసీ అధ్యక్షుడిగా రేవంత్ రెడ్డి పనిచేసిన సమయంలో బీఆర్ఎస్ ముఖ్య నాయకులు ఎలాగైతే విమర్శలు, ఎగతాళి చేశారో... ఇప్పుడు కూడా అదే విధంగా ఆయనే లక్ష్యంగా పరుష పదజాలంతో విమర్శలు చేస్తున్నారు. ముఖ్యమంత్రి సీటు కు గౌరవం ఇస్తూ సున్నితంగా విమర్శించే అవకాశం ఉన్నా ఆ ధోరణి అవలంబించడం లేదు. అదేమంటే ఆయన పీసీసీ అధ్యక్షుడిగా ఉన్నప్పుడు మా నాయకుడు కేసీఆర్ తో పాటు మాపై ఘాటుగా మాట్లాడలేదా అంటూ సమర్థించుకుంటున్నారు. ఏది ఏమైనా రాజకీయ విమర్శలు వేరు... తిట్లతో సాగే విమర్శలు వేరు.

విమర్శల్లో ఎన్నడూ లేని స్థితిని ఇప్పుడు చూస్తున్నామనేది మాత్రం వాస్తవం. ఒకప్పుడు హుందాగా సాగిపోయే రాజకీయాల్లో ఈ తిట్ల పురాణాలను పుట్టించిదెవరో అందరికీ తెలుసని పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు. అప్పట్లో కేసీఆర్ తిట్టడం మొదలు పెడితే... పొట్టు పొట్టుగా తిట్టేవారు. దానికి కౌంటర్ గా మొదలైన ఎదుటి పక్షం తిట్లు భరించే స్థితిలో బీఆర్ఎస్ నేతలు లేరన్న విషయం అర్థం అవుతూనే ఉంది. దీని సంగతి పక్కన పెడితే... టీఆర్ఎస్ ముఖ్య నాయకులు కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు, కవిత లు ముఖ్యమంత్రి పై చేసే వ్యక్తిగత విమర్శలకు మంత్రులు అదే స్థాయిలో స్పందించండం లేదనేది మాత్రం కనిపిస్తున్న వాస్తవం. ఒక వేళ మీడియా సమావేశం పెట్టినా మనకెందుకులే అనే రీతిలో మొక్కుబడిగా మాట్లాడి మమ అనిపిస్తున్నారు. ప్రభుత్వం ఏర్పాటైన కొత్తలో మంత్రులు కొండ సురేఖ, జూపల్లి కృష్ణారావు, తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సీతక్క తమదైన శైలిలో ఘాటుగా ధీటుగా మీడియా సమావేశాల్లో బీఆర్ఎస్ నేతలపై విరుచుకుపడే వారు. ఎక్కడ కూడా తగ్గకుండా అదే స్థాయిలో ప్రతిస్పందించే వారు. అయితే ఇప్పుడా దూకుడు, దుమ్ము దులుపుడు తగ్గించి నిర్లిప్తంగా ఉండిపోతున్నారని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. మంత్రి పదవులు తమ నియోజకవర్గం కోసమే అన్నట్లుగా ఇల్లు చక్కబెట్టుకుంటున్నారు. కనీసం జిల్లా స్థాయిలో కూడా తమ పలుకుబడిని ఉపయోగించి ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలు చేపట్టడం లేదనే విమర్శలు సైతం లేకపోలేదు. నియోజకవర్గ ప్రజలకు ఇబ్బంది కలిగితే మాత్రం తమకే ఇబ్బంది వచ్చిందన్నట్లుగా చకచకా అధికారులను పురమాయించి పనులను పూర్తి చేయించుకుంటున్నారు. వీళ్ళు నియోజకవర్గం మంత్రులా ? రాష్ట్రానికి మంత్రులా ? అనే చర్చ కాంగ్రెస్ కార్యకర్తల్లోనే నడుస్తోంది. రేవంత్ రెడ్డికి మంత్రుల బలం లేదనేది ప్రతిపక్ష నేతలు గమనించి, విమర్శల దాడిని తీవ్రతరం చేస్తున్నారని పరిశీలకులు విశ్లేషిస్తున్నారు.


### వారి స్థాయి సరిపోవడం లేదు !

సీఎం రేవంత్ రెడ్డి పై ప్రతిపక్షాలు చేసే విమర్శలను ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య, ఆది శ్రీనివాస్, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ వంటి వారు తిప్పికొడుతున్నా జనంలోకి అంతగా వెళ్ళడం లేదు. చోటా మోటా నాయకులు మాట్లాడుతున్నారంటూ ప్రజలు టీవీ చానెల్ మార్చేస్తున్నారు. వ్యక్తిగత విమర్శలను సీఎం తిప్పికొట్టిన సందర్భాల్లో ప్రజలు ఆసక్తిగా చూస్తున్నారు. పత్రికల్లో చదువుతున్నారు. తనపై వచ్చిన ఆరోపణలకు తానే సమాధానం చెప్పుకోవాల్సిన పరిస్థితులు నాడూ నేడూ ఉన్నాయి. ఇక మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, డీ. శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ తో పాటు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క బీఆర్ఎస్ చౌకబారు విమర్శలను త్రిప్పి కొడుతున్నారు. కానీ రేవంత్ రెడ్డి పై చేసిన వ్యక్తిగత దూషణలపై మాత్రం తీవ్రంగా స్పందించడం లేదనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. కాంగ్రెస్ పార్టీపై, రాహుల్ గాంధీ పై విమర్శలు చేసిన సందర్భంలోనే కొంత కఠినంగా బదులిస్తున్నారు. రేవంత్ రెడ్డి పట్ల మంత్రులు ఎందుకిలా వ్యవహరి స్తున్నారని కాంగ్రెస్ శ్రేణుల్లో నే చర్చ జరుగుతోంది.

# ఖబర్దార్ పాక్...చీల్చి చెండాడుతాం

(మొదటి పేజీ తరువాయి)

ఈ క్రమంలో సైనిక దళాలకు ఆయన సెల్యూట్ చేశారు. పాక్‌తో చర్చలంటూ జరిగితే... టెర్రరిజం, ఆక్రమిత కాశ్మీర్‌పైనే ఉంటుందన్నారు. ఇందులో మూడో వ్యక్తి జోక్యాన్ని కూడా సహించబోమన్నారు. ఆపరేషన్ సిందూర్ తరవాత ప్రధాని మోడీ సోమవారం రాత్రి జాతిని ఉద్దేశించి ఉద్వేగపూరిత ప్రసంగం చేశారు. టెర్రరిజం, భారత్‌పై దాడులు, అమాయక ప్రజల ఉచకోతలను ప్రధానంగా ప్రస్తావించారు. పహల్‌గామ్ ఊచకోత వ్యక్తిగతంగా తనను ఎంతగానో కలచి వేసిందన్నారు. ప్రజలంతా ఒక్కటిగా ఈ ఘటనపై శాస్తి జరగాలని కోరుకున్నారని, ప్రజల ఆకాంక్షల మేరకు భారత రక్షణ దళాలు వందమంది టెర్రరిస్టులను సమూలంగా సర్వనాశనం చేశాయని అన్నారు. ఉగ్రవాదుల తండాలను ధ్వంసం చేశాయని, ఉగ్రవాదులు కలలో కూడా ఊహించనంత దారుణంగా మన సైన్యం వారిని దెబ్బతీసిందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. సైనికుల పరాక్రమం, సాహసాలకు సెల్యూట్ చేస్తున్నట్లు ప్రకటించారు. ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్న పాకిస్థాన్ చర్యలపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్నా తుదముట్టిస్తామని స్పష్టం చేశారు. అణ్వాయుధాల ఆధారంగా ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తే సహించేది లేదని పాకిస్థాన్‌ను గట్టిగా హెచ్చరించారు. భారత్ నిర్ణయాలకు అనుగుణంగానే చర్చలు సాగుతాయని, ఇందులో ఎలాంటి అనుమానం లేదని ప్రకటించారు. గడిచిన నాలుగు రోజులుగా భారత సైన్యం సామర్థ్యాన్ని,



సంయమనాన్ని చూస్తున్నాం. నిఘా వర్గాల సామర్థం, శాస్త్రసాంకేతిక సామర్థ్యాన్ని దేశం చూసింది. మన దేశం అసమాన వీరత్వాన్ని ప్రదర్శించింది. సైన్యం సాహసం, పరాక్రమాన్ని దేశం చూసింది. భారత రక్షణ దళాలు చూసిన ధైర్య సాహసాలు దేశానికి తలమానికం. పహల్గాంలో ఉగ్రవాదులు మతం పేరి అడిగి మరీ కుటుంబ సభ్యుల ముందు కాల్చి చంపారు. ఈ ఉగ్రదాడితో దేశమంతా నివ్వెర పోయింది. ఉగ్రవాద దాడులపై ప్రతి హృదయం జ్వలించింది. పౌరులు, పార్టీలు అన్నీ ఏకతాటిపైకి వచ్చి ఉగ్రవాదానికి వ్యతిరేకంగా నిలబడ్డాయి. భారతీయ మహిళల నుదిటిపై సిందూరం తుడిచేసే వారికి ఎలాంటి బుద్ధి చెప్పాలో అదే ఆపరేషన్ సిందూర్. ఉగ్రవాదులు కలలో కూడా ఊహించనంత దారుణంగా భారత్ దెబ్బతీసింది. ఉగ్రవాదుల శిబిరాలపై భారత మిసైళ్లు, డ్రోన్లు కచ్చితమైన లక్ష్యంతో దాడులు నిర్వహించాయి. బహావల్‌పుర్, మురుద్కే లాంటి తీవ్రవాద స్థావరాలపై దాడి చేసి భీతావహ పరిస్థితిని భారత్ సృష్టించింది. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ఉగ్రవాదులు, ఉగ్రవాద సానుభూతిపరులకు ఏం చేస్తుందో భారత్ చెప్పింది. పాక్ గర్వంగా చెప్పుకొనే మిసైళ్లను ధ్వంసం చేశాం. పాకిస్థాన్ విమానాలు గాల్లోకి ఎగరలేని పరిస్థితిని భారత్ తీసుకొచ్చింది. భారత్ చర్యలకు బెంబేలెత్తిపోయిన పాకిస్థాన్ కాల్పుల విరమణకు ప్రపంచం మొత్తాన్ని వేడుకుంది. పాక్ డీజీఎంవో కాల్పుల విరమణ చర్చలకు పరిగెత్తుకుంటూ వచ్చారని అన్నారు. ఓ రకంగా చెప్పాలంటే కాళ్ల బేరానికి వచ్చారని అన్నారు. రెండున్నర దశాబ్దాలుగా పాక్‌లో విచ్చలవిడిగా తిరుగుతున్న ఉగ్రవాద తండాలను ఒక్క దెబ్బతో భారత్ తుడిచిపెట్టింది. భారత్‌కు వ్యతిరేకంగా పాక్ నుంచి కుట్రలు పన్నుతున్న ఉగ్రతండాలను తుదముట్టించింది. భారత్ దెబ్బకు పాక్ నిరాశనిస్పృహల్లో కూరుకుపోయింది. అచేతనావస్థకు చేరుకుంది. దాడులతో ఏటూ పాలుపోని పాక్.. భారత్‌లోని జనావాసాలు, పాఠశాలలపై దాడికి దిగింది. పాక్ నుంచి ప్రయోగించిన డ్రోన్లు, మిసైళ్లను భారత్ క్షిపణి రక్షణ వ్యవస్థ సరిహద్దులు దాటకుండానే కూల్చేసింది. పాక్ రక్షణ వ్యవస్థలను భారత క్షిపణులు ఛిన్నాభిన్నం చేశాయి.

## నేడు పాలిసెట్ ప్రవేశ పరీక్ష

ఈ పరీక్ష కోసం రాష్ట్రవ్యాప్తంగా 276 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు కన్వీనర్ తెలిపారు. పాలిసెట్ -2025కు రాష్ట్రవ్యాప్తంగా 1,06,716 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నట్లు- పేర్కొన్నారు. మంగళవారం ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు పాలిసెట్ పరీక్ష జరుగుతుందని, విద్యార్థులను పరీక్షా కేంద్రంలోకి ఒక గంట ముందుగానే అంటే ఉదయం 10 గంటలకే అనుమతిస్తామని తెలిపారు. విద్యార్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. పరీక్ష ప్రారంభం అయిన తర్వాత ఒక్క నిమిషం ఆలస్యమైనా విద్యార్థులను పరీక్షా కేంద్రంల్లోకి అనుమతించమని స్పష్టం చేశారు. పాలిసెట్‌కు హాజరయ్యే విద్యార్థులలో హాల్ టికెట్‌పై ఫోటో ప్రింట్ కానివారు ఒక పాస్‌పోర్టు సైజు ఫోటో, ఏదైనా గుర్తింపు కార్డు తీసుకురావాలని తెలిపారు. విద్యార్థులు తమ వెంట పెన్సిల్, ఏరైజర్, బ్లూ లేదా బ్లాక్ బాల్ పెన్ తప్పక తీసుకొని రావాలని సూచించారు. పరీక్ష కేంద్రంలోకి సెల్ ఫోన్ కానీ, ఏ ఇతర ఎలక్ట్రానిక్స్ వస్తువులు కానీ అనుమతించబడవని పేర్కొన్నారు. ఇంజనీరింగ్ డిప్లొమా చేయాలనుకునే వారు గణితం 60 మార్కులు, భౌతిక శాస్త్రం 30 మార్కులు, రసాయన శాస్త్రం 30 మార్కులకు పరీక్ష రాయవలసి ఉంటుందని, వ్యవసాయం, ఉద్యానవన, వెటర్నరీ డిప్లొమా చేయాలనుకునే వారు అదనంగా జీవశాస్త్రంలో మరో 30 మార్కులకు పరీక్ష రాయవలసి ఉంటు-ందని తెలిపారు. ఆన్సర్ షీట్ లోని రెండు వైపుల వివరాలను పూర్తి చేసి సంతకం చేయవలసి ఉంటుంది. ఇక పరీక్ష కేంద్రాన్ని గుర్తించడానికి విద్యార్థులు ఈ సూచనలను అనుసరించాలి. అందులో మొదటగా ఆండ్రాయిడ్ స్మార్ట్ ఫోన్ల ద్వారా గూగుల్ ప్లే స్టోర్ నుండి యాప్ ను డౌన్లోడ్ అండ్ ఇన్‌స్టాల్ చేసి, పరీక్షా కేంద్రం లోకేషన్, సెంటర్ తెలుసుకోవచ్చని అన్నారు.




## రామాలయ భూముల్లో మదర్సా నిర్మాణం

- జిన్నారంలో అక్రమ అరెస్టులపై పూర్తిస్థాయి విచారణ
- బీజేపీ మెదక్ ఎంపీ రఘునందన్ రావు

**సంగారెడ్డి, (క్రైమ్ మిర్రర్):** కిషన్‌గంజ్ పేరుతో జిన్నారం మదర్సాలో ఉంటున్నది ఎవరని బీజేపీ మెదక్ ఎంపీ రఘునందన్ రావు ప్రశ్నించారు. జిన్నారంలోని కోదండ రామాలయం భూముల్లో అక్రమంగా మదర్సా నిర్మించారని ఆరోపించారు. జిన్నారంలో అక్రమ అరెస్టులపై పూర్తిస్థాయి విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. అరెస్టు చేసిన బీజేపీ నేతలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. జిన్నారం మదర్సాపై సంగారెడ్డి జిల్లా ఎస్పీ సరైన సమాధానం ఇవ్వకపోతే డీవోపీటీకి ఫిర్యాదు చేస్తానని బీజేపీ మెదక్ ఎంపీ రఘునందన్ రావు తెలిపారు. రేవంత్ ప్రభుత్వం దేశద్రోహులకు మద్దతు ఇస్తుందా అని ప్రశ్నించారు. ఒక ఎంపీగా అడిగిన ప్రశ్నలకు జిల్లా కలెక్టర్, ఎస్పీ సరైన సమాధానం ఇవ్వలేదని మండిపడ్డారు. జిన్నారం మత ఘర్షణలో అరెస్ట్ అయిన బీజేపీ కార్యకర్తలను సోమవారం సంగారెడ్డి సెంట్రల్ జైల్లో మెదక్ ఎంపీ రఘునందన్ రావు కలిశారు. ఈ సందర్భంగా రఘునందన్ మీడియాతో మాట్లాడారు. జిన్నారంలో అరెస్ట్ చేసిన వారి పట్ల రేవంత్ ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరిస్తోందని మెదక్ ఎంపీ రఘునందన్ రావు మండిపడ్డారు. జిన్నారం వ్యవహారంపై జిల్లా ఎస్పీ, కలెక్టర్ ఎందుకు స్పందించడం లేదని మెదక్ ఎంపీ రఘునందన్ రావు ప్రశ్నించారు. జిన్నారంలో ఏం జరుగుతుందో వెంటనే విచారణ జరిపించాలని ఉన్నతాధికారులను నాలుగుసార్లు ఎంపీగా తాను అడిగినా సరైన సమాధానం ఎందుకు ఇవ్వలేదని రఘునందన్ రావు ప్రశ్నించారు. దేశద్రోహులను వెంటనే దేశం నుంచి పంపించాలని కేంద్ర హోంశాఖ ఆదేశాలు జారీ చేసిన ఇప్పటికి అధికార యంత్రాంగం ఎందుకు స్పందించడం లేదని నిలదీశారు.

## తెలంగాణ అప్పులపై శ్వేతపత్రం విడుదల చేయాలి

(మొదటి పేజీ తరువాయి)



**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న అప్పులపై శ్వేత్రపత్రం విడుదల చేయాలని బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత డిమాండ్ చేశారు. మరోవైపు కంచ గచ్చిబౌలి భూములను కుదువ పెట్టి రూ.10 వేల కోట్లు అప్పు తెచ్చారని చెప్పారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో కవిత మాట్లాడారు.రేవంత్ ప్రభుత్వం రూ.1.80 లక్షల కోట్ల అప్పులు చేసింది. రూ.80 వేల కోట్లు మాత్రమే అప్పులు, వడ్డీల కోసం చెల్లించారు. మిగిలిన రూ.లక్ష కోట్లు ఎక్కడికి పోయాయి? ప్రభుత్వ అప్పులు, వ్యయంపై శ్వేతపత్రం విడుదల చేయాలన్నారు. తెలంగాణ ఆత్మగౌరవాన్ని కించపరిచేలా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడారని భారాస ఎమ్మెల్సీ కవిత విమర్శించారు. టీజీఐఐసీలో 1.75 లక్షల ఎకరాలను కేసీఆర్ అందుబాటులో ఉంచారని చెప్పారు. ప్రస్తుత ప్రభుత్వం ఆ భూమిని కుదువపెట్టాలని కుట్ర చేస్తోందని విమర్శించారు. టీజీఐఐసీని పబ్లిక్ లిమిటెడ్ కంపెనీగా మారుస్తూ రహస్య జీవో ఇచ్చారని ఆరోపించారు. అన్ని భూములను స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో కుదువపెట్టేలా జీవో తీసుకొచ్చారన్నారు. టీజీఐఐసీని పబ్లిక్ లిమిటెడ్ కంపెనీగా మారిస్తే ఎందుకు దాచారో సీఎం జవాబివ్వాలని డిమాండ్ చేశారు. స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో పెట్టాక 1.75 లక్షల ఎకరాలకు ఎవరిది బాధ్యతని ప్రశ్నించారు. నిపుణుల సిఫార్సు లేకుండా చేస్తే జీవోను ఉపసంహరించుకోవాలి. భూములు కుదువ పెట్టి.. వచ్చిన డబ్బు పక్కదారి పట్టించడమే ఈ ప్రభుత్వ లక్ష్యంగా కనిపిస్తోందని మండిపడ్డారు. లక్షా 75వేల ఎకరాలను తాకట్టు- పెట్టేందుకు సీఎం రేవంత్ రెడ్డి ప్లాన్ వేశారని, తన వద్ద నిర్దిష్టమైన ఆధారాలు ఉన్నాయని పేర్కొన్నారు. కంపెనీ హోదాను మార్చడం ద్వారా మరిన్ని వేల కోట్ల రుణం పొందాలన్నది ప్రభుత్వ ఆలోచన అని అన్నారు. తెలంగాణ భూములను స్టాక్ ఎక్స్ఛేంజిలో కుదువపెట్టే కుట్ర జరుగుతోందని, పెద్ద మొత్తంలో అప్పులు తీసుకోడానికి టీ-జీఐఐసీ ద్వారా ద్వారాలు తెరిచారని కవిత అన్నారు. కంపెనీ హోదా మార్పు విషయాన్ని ప్రజలకు చెప్పకుండా ఎందుకు దాచిపెట్టారని ఆమె ప్రశ్నించారు. తెలంగాణ భూములను స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో తాకట్టు- పెట్టాల్సిన అవసరం ఏమొచ్చిందన్నారు. స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో నష్టం జరిగితే తెలంగాణలో జమా చేసుకున్న భూముల భవితవ్యం ఏమిటని ప్రశ్నించారు. తెలంగాణ ప్రజల భవిష్యత్తుపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కనీస ఆలోచన చేయకపోవడం దారుణమన్నారు. టీ-జీఐఐసీని పబ్లిక్ లిమిటెడ్ కంపెనీగా మార్చే నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని కవిత డిమాండ్ చేశారు. గత 16 నెలల కాంగ్రెస్ పాలనలో సీఎం రేవంత్ రెడ్డి రూ 1.8 లక్షల కోట్లకుపైగా అప్పులు చేశారని, తెచ్చిన అప్పులతో ఒక్క పథకాన్ని కూడా సంపూర్ణంగా అమలు చేయలేదని, అభివృద్ధికి వెచ్చించలేదని విమర్శించారు. తులం బంగారం ఇవ్వలేదని, మహాలక్ష్మీ పథకాన్ని అమలు చేయలేదని, ఏమీ చేయలేదని తీవ్ర స్థాయిలో విమర్శించారు. గతంలో చేసిన అప్పులకు కేవలం రూ. 80 వేల కోట్లు మాత్రమే ఈ ప్రభుత్వం తిరిగి చెల్లించిందని ఎమ్మెల్సీ కవిత అన్నారు.నేను పార్టీ బలోపేతం కోసమే పని చేస్తున్నా. 47 నియోజకవర్గాల్లో పర్యటనలో వచ్చిన అభిప్రాయాలే చెబుతున్నా. పార్టీపై ప్రజల్లో నమ్మకం పెరుగుతోంది. పార్టీలో నాపై కొందరు దుష్ప్రచారం చేస్తున్నారు.. అది సరికాదు. సమయం వస్తే అన్నీ బయటకు వస్తాయి. నన్ను రెచ్చగొడితే ఇంకా గట్టిగా స్పందిస్తాను. నాపై దుష్ప్రచారం విషయంలో పార్టీ స్పందిస్తుందని భావిస్తున్నానని కవిత తెలిపారు.

## కరాచీ బేకరీ షాపుపై దాడి

**పేరు మార్చాలని డిమాండ్**

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** కేవలం హైదరాబాదులో మాత్రమే కాకుండా దేశంలోని అనేక నగరాల్లో కరాచీ బేకరీ తన వ్యాపార కార్యకలాపాలను కొనసాగిస్తున్నది. అయితే స్వాతంత్య్రం వచ్చిన తర్వాత విభజన సమయంలో పాకిస్థాన్ నుంచి భారత్ వచ్చిన ఒక ఫ్యామిలీ దీనిని స్థాపించిన సంగతి తెలిసిందే. అయితే పక్కన పాకిస్థానుతో భారత్ యుద్ధం చేస్తున్న సమయంలో దాయాది దేశంలోని ఒక నగరం పేరును కలిగి ఉండటంపై దుమారం కొనసాగుతోంది. ఇక అసలు విషయానికి వస్తే కరాచీ బేకరీని 1953లో సింధీ వ్యాపారవేత్త ఖాన్ చంద్ రమ్నాని స్థాపించిన సంగతి తెలిసిందే. తాము 100 శాతం ఇండియాలో పుట్టి సంస్థగా కరాచీ బేకరీ యాజమాన్యం చెబుతున్నప్పటికీ కొందరు మాత్రం సదరు వ్యాపార సంస్థపై దాడులను మాత్రం ఆపటం లేదు. దాదాపు 70 ఏళ్ల నుంచి కరాచీ పేరుతో కొనసాగిస్తున్న వ్యాపార పేరును మార్చుకోవాలంటూ శనివారం దాదాపు 10 మంది బీజేపీ కార్యకర్తలు దాడికి దిగారు. ఈ క్రమంలో నగరంలోని వారికి చెందిన ఒక బేకరీ నేమ్ బోర్డును ధ్వంసం చేస్తూ దాడికి తెగబడ్డారు. దీనికి తోడు హైదరాబాదుతో పాటు- విశాఖలోని కరాచీ బేకరీ షాపుల ఎదుట నిరసనకారులు బిజినెస్ పేరు మార్చుకోవాలంటూ డిమాండ్ చేశారు. శత్రుదేశంలోని ఒక నగరం పేరును కొనసాగించటాన్ని వారు తప్పుపడుతున్నారు. ఈ క్రమంలోనే బీజేపీ కార్యకర్తలు శంషాబాద్ ప్రాంతంలోని ఒక కరాచీ బేకరీపై దాడి చేస్తూ పాకిస్థాన్ మర్దాబాద్, భారత్ మాతా జిందాబాద్ అంటూ నినాదాలు చేస్తూ దాడికి యత్నించిన వీడియో సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది. ఈ క్రమంలో నిరసన కారులను అడ్డుకునేందుకు పోలీసులు ప్రయత్నించినప్పటికీ వారు బేకరీ పేరు ఉన్న బోర్డును ధ్వంసం చేస్తున్న విజువల్స్ సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్నాయి. అయితే ఈ దాడిలో అక్కడ పనిచేస్తున్న ఉద్యోగులు సేఫ్ గా ఉన్నారని, పెద్దగా ఆస్తినష్టం కూడా జరగలేదని పోలీసులు చెప్పారు. సకాలంలో అక్కడికి చేరుకుని పరిస్థితులను అదుపులోకి తీసుకొచ్చినట్లు- వారు వెల్లడించారు. మరోపక్క బేకరీ యజమానులు ఇది తమ తాతాల కాలం నుంచి వస్తున్న వ్యాపారమని, తమకు అండగా నిలబడాలని కోరుతున్నారు.

# వందబెడ్స్ ఆస్పత్రిగా పరిగి కమ్యూనిటీ సెంటర్

## హాస్పిటల్ భవనం నిర్మాణానికి మంత్రి దామోదర శంకుస్థాపన



**వికారాబాద్, (క్రైమ్ మిర్రర్):** పరిగి కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను వంద బెడ్ల ఏరియా హాస్పిటల్‌గా అప్‌గ్రేడ్ చేస్తున్నట్లు ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ప్రకటించారు. ఈ ప్రాజెక్ట్‌కు సుమారు రూ.26 కోట్ల వ్యయం వెచ్చించి, రెండు సంవత్సరాల్లో కొత్త హాస్పిటల్‌ను ప్రజల సేవకోసం అందుబాటు లోకి తెచ్చే దిశగా వారు చర్యలు తీసుకుంటు-న్నారని తెలిపారు. హాస్పిటల్‌లో అన్ని రకాల స్పెషాలిటీ వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని చెప్పారు. వికారాబాద్ జిల్లా పరిగిలో హాస్పిటల్ భవనం నిర్మాణానికి ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ప్రత్యేకంగా, కిడ్నీ పేషెంట్ల కోసం డయాలసిస్ సెంటర్‌లో బెడ్లు, మిషన్ల సంఖ్య పెంచే పక్రియను ప్రారంభించామన్నారు. హాస్పిటల్‌లో ట్రామా కేర్ సెంటర్ ఏర్పాటు- చేయడం ద్వారా, రోడ్డు ప్రమాదాలు , ఇతర ఎమర్జెన్సీల్లో ప్రజల ప్రాణాలు కాపాడే సదుపాయాలు అందజేస్తామని చెప్పారు.అంబులెన్స్ సేవలను మరింత మెరుగుపరచేందుకు, కొత్త అంబులెన్స్‌లు తీసుకురావడంపై దృష్టి పెట్టిన మంత్రి, ముఖ్యంగా ఎమర్జెన్సీ రెస్పాన్స్ టైమ్‌ను పది నిమిషాలకు తగ్గించే లక్ష్యంతో పని చేస్తున్నట్లు- చెప్పారు. ఇటీ-వలే 213 కొత్త అంబులెన్స్‌లను గౌరవ సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారని, భవిష్యత్తులో మరిన్ని అంబులెన్స్లు అందుబాటు-లోకి తీసుకొచ్చే వాగ్దానం చేశారు. పరిగిలో నర్సింగ్ కాలేజీ ఏర్పాటు- చేసే దిశగా పరిశీలన చేపడుతున్నట్లు- మంత్రి తెలిపారు. రాష్ట్రంలో గతేడాది 16 కొత్త నర్సింగ్ కాలేజీలను ప్రారంభించడం, అలాగే గ్రామీణ ప్రాంతాల్లో నర్సింగ్ విద్యను అందించడం, యువతకు దేశం , విదేశాలలో ఉద్యోగ అవకాశాలు అందించేందుకు ప్రోత్సహించడం జరుగుతోందని చెప్పారు. 6956 నర్సింగ్ ఆఫీసర్ పోస్టులను భర్తీ చేసినట్లు-, మరో 2300 పోస్టుల భర్తీ పక్రియ కూడా త్వరలో పూర్తి కానున్నట్లు- వెల్లడించారు. హెల్త్ క్యాంపెయిన్లు నిర్వహించడం, గ్రామీణ ప్రాంతాల్లో ఎన్‌సీడీ (నాన్-కమ్యూనికబుల్ డిసీజెస్) క్లినిక్స్ ఏర్పాటు- చేయడం, అలాగే 4 రీజనల్ కేన్సర్ సెంటర్ల ఏర్పాటు- పై కూడా దృష్టి పెట్టామని చెప్పారు. ప్రజలు తమ ఆహార అలవాట్లను సరిదిద్దుకుని, వ్యాయామం చేయడం ద్వారా వ్యాధుల నుండి రక్షించుకోవాలని సూచించారు. ప్రభుత్వ హాస్పిటళ్ల రూపురేఖలను మార్చి, వాటిని ఆకర్షణీయంగా , పేషెంట్లకు సౌకర్యవంతమైన వాటిగా మారుస్తామని, ఈ కార్యక్రమం ద్వారా మెరుగైన వైద్య సేవలు అందించబడతాయని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి, తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి, ఎమ్మెల్సీ పట్నం మహేందరె రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్‌లో భారీగా డ్రగ్స్ దందా

## 106 కిలోల గంజాయి సీజ్

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** హైదరాబాద్ అడ్డాగా మరోసారి భారీ డ్రగ్స్ దందా వెలుగులోకి వచ్చింది. తాజాగా ఉప్పల్‌లో భారీగా డ్రగ్స్ పట్టుకున్నారు. ఇందుకు సంబంధించిన వివరాలను సోమవారం మీడియాకు ఎక్సైజ్ జాయింట్ కమిషనర్ ఖురేషి వెల్లడించారు. ఉప్పల్‌లో 106 కిలోల గంజాయి సీజ్ చేసుకున్నామని ఎక్సైజ్ జాయింట్ కమిషనర్ ఖురేషి తెలిపారు. ఉప్పల్ హెచ్‌సీఎల్ ప్రాంతంలో ఒక గోదాంలో నిందితులు గంజాయి నిల్వ చేశారని చెప్పారు. పక్కా సమాచారంతో గంజాయి సీజ్ చేశామని.. ఇద్దరు నిందితులను అరెస్టు చేశామని ఖురేషి తెలిపారు. 106 కేజీల గంజాయిని 56 ప్యాకెట్‌లలో నిందితులు ప్యాక్ చేశారని అన్నారు. పట్టు-బడ్డ గంజాయి విలువ సుమారు రూ.53 లక్షలు ఉంటు-ందని తెలిపారు. ఒక్కో ప్యాకెట్‌లో రెండు కేజీల గంజాయిని నింపారని చెప్పారు. ఈ కేసులో కట్ల వివేక్ రెడ్డి, మధు కిరణ్‌లను అరెస్టు చేశామని అన్నారు. వివేక్‌రెడ్డి ప్రైవేట్ ఇంజనీరింగ్ కళాశాలల్లో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పని చేశారని ఖురేషి చెప్పారు. ఈ ఇద్దరు ఇచ్చిన సమాచారం మేరకు మల్కాన్‌గిరి ప్రాంతానికి చెందిన రాంబాబును ప్రధాన నిందితుడిగా గుర్తించామని తెలిపారు. రాంబాబు పరారీలో ఉన్నాడని.. అతని కోసం గాలిస్తున్నామని చెప్పారు. రాంబాబు మల్కాన్‌గిరి నుంచి నిందితులకు గంజాయి పంపుతారని



తెలిపారు. కట్ల వివేక్‌రెడ్డి, మధు కిరణ్ ఈ గంజాయిని హైదరాబాద్‌తో పాటు- ఇతర ప్రాంతాలకు చేర వేస్తారని చెప్పుకొచ్చారు. తాను పంపిన గంజాయి స్టాక్‌ను క్లియర్ చేసినందుకుగాను రాంబాబు ఇద్దరు నిందితులకు రూ.50 వేలు ఇస్తాడని ఖురేషి తెలిపారు. రాంబాబును ఇంకా అదుపులోకి తీసుకోలేదని.. ఆయనను విచారించిన తర్వాత కీలక సమాచారం వెలుగులోకి వస్తుందని ఎ-కై-÷-సజ్ జాయింట్ కమిషనర్ ఖురేషి తెలిపారు. వివేక్‌పై ఆల్రెడీ రెండు కేసులు ఉన్నాయని.. రాంబాబుపై భద్రాచలంలో రెండు కేసులు ఉన్నాయని వివరించారు. మల్కాన్‌గిరి అటవి ప్రాంతంలో గంజాయిని ప్రత్యేకంగా ప్యాక్ చేస్తారని తెలిపారు. మల్కాన్‌గిరి నుంచి హైదరాబాద్‌కు వివిధ మార్గాల్లో గంజాయిని తీసుకువచ్చి విక్రయిస్తున్నారని వెల్లడించారు.

## హరీష్ రావు, కవితలను సాగనంపే యత్నం

**ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య సంచలన వ్యాఖ్యలు**

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పదేళ్ల బీఆర్ఎస్ పాపాలపైన మాట్లాడినందుకు ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య ధన్యవాదాలు తెలిపారు. భౌగోళిక తెలంగాణ మాత్రమే వచ్చిందని.. సామాజిక తెలంగాణ రాలేదని ఎమ్మెల్సీ కవిత మాట్లాడారని చెప్పారు. బీఆర్ఎస్ మూడు ముక్కలు, నాలుగు చెక్కలుగా మారబోతుందని ఎద్దేవా చేశారు. పదేళ్లలో కవిత పదవులు అనుభవించి వేల కోట్లు- దండుకుని.. ఆ రోజు ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు. బీఆర్ఎస్ పాపాలపై కవిత ఇప్పుడు మాట్లాడుతున్నందుకు సంతోషంగా ఉందన్నారు. బీఆర్ఎస్‌లో మూడు ముక్కలాట నడుస్తోందని ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య విమర్శించారు. మాజీ మంత్రి హరీష్‌రావు, కవితలను బీఆర్ఎస్ నుంచి బయటకు పంపించాలని కేటీఆర్ చూస్తున్నారని ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య ఆరోపణలు చేశారు. పార్టీ నుంచి బయటకు పంపించే ప్రయత్నాలు జరుగుతున్నందు వల్లనే రైతుబంధు, సామాజిక తెలంగాణ విషయాలను కవిత మాట్లాడుతోందని చెప్పారు. గతంలో విజయశాంతి, ఆలే నరేంద్రలను బీఆర్ఎస్ నుంచి బయటకు పంపించినట్లే కవితను కూడా బయటకు పంపుతారని ఆరోపించారు. తెలంగాణ ప్రజల కోసం కవిత జైలుకు పోలేదని... లిక్కర్ స్కాం చేసి జైలుకు వెళ్లిందని విమర్శించారు. కేసీఆర్ చేసిన అప్పులు, కేటీ-ఆర్ చేసిన తప్పులను కవిత బయట పెట్టాలని డిమాండ్ చేశారు. పార్టీలో విలువ, గౌరవం లేకపోవడంతోనే కవిత మాట్లాడుతోందని అన్నారు. కరివేపాకులా కవితను బీఆర్ఎస్‌లో చూస్తున్నారని విమర్శించారు. తెలంగాణ ప్రజలు అరిగోస పడినప్పుడు కవిత మాట్లాడితే బాగుండేదని ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య తెలిపారు.

# ద్రోణి ప్రభావంతో తెలంగాణలో వానలు

**హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడి**

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** ద్రోణి ప్రభావంతో తెలంగాణలో నాలుగు రోజులు వానలు పడుతాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఉరుములు, మెరుపులు, భారీ ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురుస్తాయని హెచ్చరించింది. ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్, కొత్తగూడెం, ఖమ్మం, ఆసిఫాబాద్, మంచిర్యాల, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో గంటకు 40-50 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశం ఉందని హెచ్చరించింది. ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ని జారీ చేసింది. మంగళవారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, యాదాద్రి భువనగిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో గంటకు 40-50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగులు వీస్తాయని.. పిడుగులతో కూడిన వానపడే అవకాశం ఉందంటూ ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేసింది వాతావరణశాఖ. అలాగే నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, సిద్దిపేట, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాల్లో అక్కడక్కడ వానలు కురుస్తాయని తెలిపింది.

## ఎడిటోరియల్



# చర్చలకు ముందురోజు ప్రశాంతత

### ఆదివారం నుంచి సోమవారం వరకు నిశ్శబ్దం

### వెనక్కి తగ్గిన పాక్..సరిహద్దుల్లో ఆగని కాల్పుల మోత

**ఆపరేషన్ సిందూర్ తర్వాత పెరిగిన ఉద్రిక్తతలు ప్రస్తుతం తగ్గుముఖం పడుతున్నాయి. భారత్-పాకిస్తాన్ కాల్పుల విరమణకు అంగీకరించిన నేపథ్యంలో.. సోమవారం ఇరుదేశాల డీజీఎంవో స్థాయిలో మధ్య చర్చలు జరుగనున్న క్రమంలో పాక్ దారికి వచ్చినట్లే కనిపిస్తోంది.**

శనివారం రాత్ర మరోమారుకాల్పులకు తెగబడడంతో భారత్ ఆపరేషన్ సింధూర్ ముగియలేదని, గట్టిగా బదులిచ్చింది. ఈక్రమంలో ప్రస్తుతంలో సరిహద్దు పరిస్థితిపై సైన్యం ప్రకటన చేసింది. జమ్మూ కశ్మీర్‌లో రాత్రి కాల్పులు జరుగలేదని పేర్కొంది. అంతర్జాతీయ సరిహద్దు, ఇతర ప్రాంతాల్లో రాత్రి సమయాల్లో ప్రశాంతంగా ఉన్నట్లు వెల్లడించింది. ఆదివారం రాత్రి నుంచి సోమవారం ఉదయం వరకు ఎలాంటి ఉద్రిక్త పరిస్థితులు చోటు చేసుకోలేదని సైన్యం పేర్కొంది. ఇటీవల రోజుల్లో తొలిసారిగా రాత్రి వేళ ప్రశాంతమైన వాతావరణం కనిపించిందని చెప్పింది. ఇదిలా ఉండగా.. సోమవారం ఇరుదేశాల జీడీఎంవోలు హాట్‌లైన్‌లో కాల్పుల విరమణ కొనసాగింపు, ఉద్రిక్తతల తగ్గింపుపై చర్చించే అవకాశం ఉండడంతో పాక్ కాల్పులకు తెగబడకుండా సంయమనం పాటించింది. ఈ నెల 10న ఇరుదేశాల మధ్య కాల్పుల విరమణ అవగాహన జరిగిన విషయం తెలిసిందే. అవగాహన ఉల్లంఘనలపై పాక్ డీజీఎంవోకు హాట్‌లైన్‌లో భారత్ సందేశం పంపింది. కాల్పుల విరమణ ఒప్పందం ఉల్లంఘిస్తే తగిన రీతిలో జవాబిస్తామని హెచ్చరించింది. ఏప్రిల్ 22న పహల్గాంలో జరిగిన ఉగ్రవాద దాడిలో 26 మంది చనిపోయిన విషయం తెలిసిందే. ఆ తర్వాత భారత్-పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తతలు పెరిగాయి. ఉగ్రదాడికి పాకిస్తాన్‌లో ఉగ్రమూకలే కారణమని భారత్ గుర్తించింది. ఈ క్రమంలో మే 7న భారత్ ఆపరేషన్ సిందూర్ ప్రారంభించింది. పాక్, పీవోకేఈలోని తొమ్మిది ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేసింది. ఆ తర్వాత భారత్‌ను లక్ష్యంగా చేసుకొని పాకిస్తాన్ డ్రోన్లు, మిస్సైల్స్‌తో విరుచుకుపడింది. దాంతో భారత సైన్యం దాడులను సమర్థవంతంగా తిప్పికొట్టిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఎలాంటి షరతులు లేకుండా చర్చలు జరగాలని ఒప్పందంలో భారతదేశం స్పష్టంగా చెప్పింది. కాల్పుల విరమణ ప్రాధాన్యతగా అంగీకారాన్ని పాకిస్తాన్ తెలిపింది. ముందస్తు, తదుపరి షరతులు లేకుండానే చర్చలు జరగాలని భారతదేశం పేర్కొంది. ఇప్పటికే శనివారం 3.35గంటల కు భారత్ డీజీఎంఓతో హాట్‌లైన్‌లో పాకిస్తాన్ డీజీఎంఓ మాట్లాడారు. కాల్పుల విరమణ అంశాన్ని ప్రతిపాదించి.. వెంటనే అమలు చేయాలని పాకిస్తాన్ కోరింది. 48 గంటల పాటు కాల్పుల విరమణ అమలు తర్వాత చర్చలకు పాకిస్తాన్ అంగీకరించింది. శనివారం సాయంత్రం 5గంటల నుంచి కాల్పుల విరమణ అమల్లోకి వచ్చిందని భారతదేశం తరపున విదేశాంగ శాఖ కార్యదర్శి మిశ్రీ ప్రకటించారు. ఈ ప్రకటన అనంతరం భారతదేశం సరిహద్దు వెంట కొన్ని ప్రాంతాల్లో పాకిస్తాన్ సైన్యం నియమాన్ని ఉల్లంఘించి కాల్పులు జరిపారు. ఈ విషయంపై శనివారం రాత్రే పాకిస్తాన్‌పై భారత్ తీవ్ర నిరసన వ్యక్తం చేసింది. ఈ ఒప్పందాన్ని ఉల్లంఘిస్తే చూస్తూ ఊరుకోమని, తమ సైన్యం తగిన రీతిలో సమాధానం చెబుతోందని భారత విదేశాంగ శాఖ కార్యదర్శి తీవ్రంగా హెచ్చరించింది. ఉగ్రవాదులను అంతం చేయడమే లక్ష్యంగా పాకిస్తాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌పై భారత్ ఆపరేషన్ సిందూర్ చేపట్టినట్టు- భారత సైన్యం ప్రకటించింది. తొమ్మిది ఉగ్రవాద స్థావరాలను గుర్తించి మే 7న దాడులు జరిపామని, 100 మందికి ఉగ్రవాదులను మట్టుబెట్టామని తెలిపింది. పహల్గాంలో 26 మంది అమాయక టూరిస్టులను ఉగ్రవాదులు పొట్టనపెట్టు-కున్నారని వెల్లడించింది. ఆపరేషన్ సిందూర్‌కు సంబంధించి త్రివిధ దళాల అధికారులు ఆదివారం నాడు మీడియా సమావేశంలో ఈ వివరాలు వెల్లడించారు. లెఫ్టినెంట్ జనరల్ రాజీవ్ ఘాయ్, ఎయిర్ మార్షల్ అవదేష్ కుమార్ భార్తి, వైస్ అడ్మిరల్ ఏఎన్ ప్రమోద్, మేజర్ జనరల్ సందీప్ ఈ సమావేశంలో పాల్గొన్నారు. పాకిస్థాన్ మొదటిరోజు డ్రోన్ దాడులపై విరుచుకపడటంతో దాదాపు అన్నింటిని ఇండియన్ ఎయిర్ డిఫెన్స్ అడ్డుకుని కూల్చేసిందని, భారత్ జరిపిన కౌంటర్ అటాక్‌లో లాహోర్‌లోని రాడార్ ఇన్‌స్టలేషన్ ధ్వంసమైందని లెఫ్టినెంట్ జనరల్ రాజీవ్ ఘాయ్ తెలిపారు. పాక్ భూతల దాడులను అడ్డుకునేందుకు పలు చర్యలు తీసుకున్నామన్నారు. లైన్ ఆఫ్ కంట్రోల్ వెంబడి భారత బలగాలు జరిపిన ఎదురు కాల్పుల్లో 35 నుంచి 40 మంది పాక్ జవాన్ల హతమైనట్టు- చెప్పారు. ఉగ్రవాద స్థావరాలపై భారత్ దాడులతో పాక్ వణికిపోయిం దన్నారు. అయితే పౌరులే లక్షయంగా మనపై పాక్ దాడులు జరిపి తగిన మూల్యం చెల్లించుకుందని చెప్పారు. ఐఏఎఫ్ ఇన్‌స్టలేషన్లను పాక్ టార్గెట్‌గా చేసుకుని దాడులు జరిపినట్టు- మార్షల్ అవదేశ్ కుమార్ చెప్పారు. అయితే వాటిని మధ్యలోనే అడ్డుకోవడంతో భూతలంపై ఎలాంటి నష్టం జరగలేదన్నారు. వెస్ట్రన్ ఫ్రంట్ వెంబడి ఎయిర్ బేస్‌లు, కమాడ్ సెంటర్లపై దాడులను పూర్తి సమన్వయంతో తిప్పికొట్టామని, ఎలాంటి దాడులనైనా తీవ్రంగా ప్రతిఘటిస్తామనే స్పష్టమైన సందేశాన్ని ఇచ్చామని మార్షల్ భార్తి చెప్పారు.




# ట్రంప్ నమ్మదగిన అధినేత కాదు !

ప్రపంచంలో ఇప్పటకే రెండు యుద్ధాలు కొనసాగుతున్నాయి. వాటిని నివారించే ప్రయత్నంలో టకరంప్ విఫలం అయ్యారు. ఎన్నికల ప్రచారంలోయుద్ధ నివారణకు కృషి చేస్తానని ట్రంప్ చేసిన హామీ విఫలం అయ్యింది. రష్యా-ఉక్రెయిన్ మధ్య యుద్దాన్ని ట్రంప్ అపలేక పోయారు. సరికదా ఉక్రెయిన్‌కు అమెరికా ఆయుధాలను సరఫరా చేసింది. అలాగే పాలస్తీనాపై ఇజ్రాయిల్ విరుచుకు పడుతోంది. అక్కడా ఇజ్రాయిల్‌కు అమెరికా ప్రత్యక్ష మద్దతు కొనసాగుతోంది. ఇజ్రాయల్ కూడా హమాస్ ఉగ్రవాదుల ఏరివేత లక్ష్యంగా యుద్ధంచేస్తోంది. ఈ యుద్ధాన్ని కూడా ఆపేందుకు ట్రంప్ ప్రయత్నించలేదు. భారత్ -పాక మధ్య అసలు యుద్ధమే మొదలు కాలేదు. కేవలం కాల్పులు మాత్రమే సాగుతున్నాయి. భారత్‌పై ఉగ్రదాడి నేపథ్యంలో ఉగ్రవాదుల ఏరివేత లక్ష్యంగా ఆపరేషన్ సింధూర్ చేపట్టింది. వందమంది ఉగ్రవాదులను మట్టుబెట్టింది. అందులో భారత్ కోరుతున్న ఉగ్రవాదులు కూడా ఉన్నారు. కానీ ఎక్కడా జనావాసలు లక్ష్యంగా దాడులకు దిగలేదు. కానీ దీనికి ప్రతిగా పాకిస్థాన్ జనావాసాలు లక్ష్యంగా దాడులకు తెగబడింది.

ఈ క్రమంలో భారత్ పాక్ ఎయిర్ బేస్‌లు మొదలు మరోటి కాదు. అదే సమయంలో భారత్, పాక్ దేశాలతో వాణిజ్య అవకాశాలను గణనీయం గా పెంచుకుంటామని అసలు విషయాన్ని నిస్సిగ్గుగా అదే ప్రకటనలో వెల్లడించారు. కేవలం తన వాణిజ్య అవసరాల కోసం పాక్, భారత్‌లను వాడుకుంటానని చెప్పినందున మనం ట్రంప్ వ్యయహారశైలి పైనా అప్రమత్తంగా ఉండాల్సిందే. మధ్యవర్తిత్వం పేరిట జోక్యాన్ని పెంచుకొని అనేక దేశాల మధ్య ఆరని చిచ్చులా ఘర్షణలు రాజేసిన అమెరికా ఛేదించడంలో,శత్రుస్థావరాలను నేలమట్టం చేయడంలో మన సైనిక దళాల పాటవానికి 'సిందూర్' నిలువుటద్దంగా నిలిచింది. ఒకేసారి తొమ్మిది ఉగ్రవాద స్థావరాలపై గురిపెట్టి గట్టిగా చావుదెబ్బ కొట్టడంతో పాక్ ఉక్కిరిబిక్కిరి అయ్యింది. ఇలా గత నాలుగైదు రోజులుగా మన దళాలు చేసిన దాడులతో పాక్ దిమ్మతిరిగి పోయింది. మన సత్తా ఏమిటో తెలిసింది. అలాగే చైనా, అమెరికా ఆయుధాలు ఎలా పేలిపోయాయో చూశాం. అనేక చోట్ల దాడులు చేయడంతో పాటు, పాక్ దాడులను సమర్థంగా తిప్పికొట్టింది. కేవలం ప్రతిదాడులకు మాత్రమే భారత్ దిగింది. ఇక్కడ యుద్ధం అన్నదే లేదు. మరి డోనాల్డ్ ట్రంప్ ఇరు దేశాల్లో జోక్యం చేసుకుని యుద్ధ నివారణకు చర్యలు తీసుకున్నానని ఎలా చెబుతారు. పాక్ ఉగ్రవాదంలో అమెరికా కూడా నష్టపోయింది. ఈ తరుణంలో పాక్‌కు ఐఎంఎఫ్ రుణం ఇప్పించాల్సిన అవసరం ఏముందు. ట్రంప్‌కు ఎందుకు ఇక్కడ జోక్యం చేసుకోవాలని అనిపించిందన్నది ముందుముందు తేలనుంది. ఇకపోతే కాశ్మీర్ గురించి, భారత్ గురించి మాట్లాడే సమయంలో చరిత్ర కూడా తెలియకుండా ట్రంప్ అతితెలివితో వ్యవహరించారు. కాశ్మీర్ సమస్యల వెయ్యేళ్ల నుంచి ఉందని అంటూ తన డొల్లతనాన్ని బయటపెట్టుకున్నారు. నిజానికి కాశ్మీర్ సమస్య పరిష్కరించాలని భారత్ ఏనాడూ ఎవ్వరినీ కోరలేదు. భారత్- పాకిస్తాన్‌తో తమ వాణిజ్యాన్ని మరింత పెంచుకుంటామని అమెరికా అధ్యక్షులు డొనాల్డ్ ట్రంప్ చెప్పడంలోనే ఈ తతంగం ఉందని అర్థం చేసుకోవచ్చు. తమ జోక్యంతోనే ఇరుదేశాల మధ్య కాల్పుల విరమణ సాధించామంటూ గొప్పలు చెప్పుకున్న ట్రంప్..అమెరికా అసలు లక్ష్యమేంటో ఆదివారం మరో ప్రకటన ద్వారా వెల్లడించారు. వెయ్యేళ్ల కాశ్మీర్ సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం తాము మధ్యవర్తిత్వం వహిస్తామని చెప్పారు. ఓ దేశ అధ్యక్షుడు మరో దేశ సమస్య గురించి తెలియక పోవడం దౌర్భాగ్యం తప్ప ఇప్పుడు భారత్, పాక్ విషయంలోనూ అదే ప్రయత్నం చేస్తోందని గుర్తించాలి. ట్రంప్ తాజా పోస్టుపై భారత్ ప్రభుత్వం, అమెరికా విదేశాంగ శాఖ కూడా స్పందించలేదు. అయితే 'వెయ్యి సంవత్సరాల' భారత్-పాకిస్తాన్ వివాదం గురించి ట్రంప్ తప్పుగా ప్రస్తావించడం ఇదే మొదటిసారి కాదు. 2019లో పాకిస్తాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్‌తో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాశ్మీర్ సమస్యపై మధ్యవర్తిత్వం వహించడానికి సహాయం చేయమని ప్రధాని మోదీ అభ్యర్థించారని ట్రంప్ తెలిపారు. అయితే అప్పట్లో కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో దీన్ని ఖండించింది. ఇలాంటి వ్యక్తి అమెరికాకు మరోమారు అధ్యక్షుడు అయ్యాక ఇటీవల అనేక గందరగోళ చర్యలు తీసుకున్నారు. దీంతో అమెరికాలో తీవ్ర వ్యతిరేకత వచ్చింది. ప్రజలు వీధుల్లోకి వచ్చి ప్రదర్శనలు చేశారు.

ట్రంప్ తీరును దుయ్యబట్టారు. ఈ క్రమంలో మనం మన జాగ్రత్తల్లో ఉండాల్సిందే. ట్రంప్ చెప్పాడని పాక్‌ను నమ్మితే ప్రమాదమని గుర్తించాల.ఇ పహల్గాంలో భారత మహిళల సిందూరాన్ని నేలరాల్చిన పాక్ ముష్కరుల స్థావరాలపై భారత సైనిక, వైమానిక, రక్షణ దళాలు క్షిపణులతో అగ్నివర్షం కురిపించాయి. ఉగ్రవాదంపై ప్రతీకారంగా 'ఆపరేషన్ సిందూర్' పేరిట జరిపిన మహోగ్ర దాడిలో పాకిస్థాన్‌గడ్డపై ఇష్టారాజ్యంగా నడుపుతున్న ఉగ్రవాద శిక్షణా స్థావరాలు సమూలంగా ధ్వసం అయ్యాయి. లక్ష్యాలను ఎఫ్-16లను కూడా మన వాయుసేన కుప్పకూల్చింది.భారత రక్షణ దళాలు మొత్తం తొమ్మిది లక్ష్యాలను ఎంచుకోగా అందులో ఐదు పాక్ భూభాగంలో, మిగిలిన నాలుగు పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో ఉన్నాయి. ఉగ్రదాడులకు పథకాలు వేసే, ఆ దాడులను నిర్దేశించే ప్రదేశాలే లక్ష్యంగా క్షిపణుల వర్షం కురిపించినట్టు రక్షణశాఖ వెల్లడించడం విశేషం. అక్కడి ప్రజలకు, ఆస్తులకు నష్టం జరగకుండా మన సైన్యం మానవత్వాన్ని చాటిచెప్పింది. మన లక్ష్యం ఉగ్రవాద మూకల రహస్య స్థావరాలను ధ్వంసం చేయడం మాత్రమే అని ప్రపంచానికి చాటాం. అందుకే భారత వైమానిక దళం ప్రధానంగా లష్కరే తోయిబా, జైషే మహమ్మద్ సంస్థల స్థావరాలను లక్ష్యంగా క్షిపణుల వర్షం కురిపించింది. తమ వాళ్లు 14 మంది భారత్ దాడుల్లో మరణించినట్టు- జైషే మహమ్మద్ చీఫ్ మసూద్ అజర్ ప్రకటించడం గమనార్హం. తన భూ భాగాన్ని భారత వ్యతిరేక ఉగ్రవాద కార్యకలాపాలకు సురక్షిత స్థావరంగా మార్చిన పాక్ భారత్‌పై దాడిచేయబోయి దెబ్బతిన్నది. దీంతో దిక్కుతోచక అమెరికా కాళ్లు పట్టుకుంది. ఇదే అదనుగా ట్రంప్ వేలు పెట్టాడు. ట్రంపం తీరు స్వదేశంలోనే వివాదాస్పదగా ఉంది. ఈ క్రమంలో అతడి సూచనలు పాటించాల్సిన అసవరం లేదు. పాక్‌ను అంతకన్నా నమ్మాల్సిన అవసరం కూడా లేదు.



## ఆక్వాకల్చర్ శాస్త్రవేత్త ఆత్మహత్య

### కావేరిలో డాక్టర్ సుబ్బన్న అయ్యప్పన్ బాడీ

ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ (ఐసిఎఆర్) మాజీ డైరెక్టర్ జనరల్, ప్రముఖ ఆక్వాకల్చర్ శాస్త్రవేత్త డాక్టర్ సుబ్బన్న అయ్యప్పన్ (69) శ్రీరంగపట్నంలోని కావేరి నదిలో శవమై కనిపించారు. ఆయన కనిపించడం లేదని ఆయన బంధువులు రెండు రోజుల క్రితం విద్యారణ్యపురం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. చేపల ఉత్పత్తికి సంబంధించిన నీలి విప్లవంలో ఆయన కీలక పాత్ర పోషించారు. సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ ఫ్రెష్‌వాటర్ ఆక్వాకల్చర్ డైరెక్టర్ మరియు నేషనల్ అక్రిడిటేషన్ బోర్డ్ ఫర్ టెస్టింగ్ అండ్ కాలిబ్రేషన్ లాబొరేటరీస్ చైర్మన్ వంటి పదవులను ఆయన నిర్వహించారు. 2022లో దేశం ఆయనను పద్మశ్రీతో సత్కరించింది. డాక్టర్ సుబ్బన్న అయ్యప్పన్ మైసూరులోని విశ్వేశ్వర నగర్ ఇండస్ట్రియల్ ఏరియాలోని అక్కమహాదేవి రోడ్డులో నివసిస్తున్నారు. ఆయన స్కూటర్ నది ఒడ్డున దొరికింది. ప్రాథమిక దర్యాప్తులో అతను మూడు రోజుల క్రితం శ్రీరంగపట్నంలోని సాయిబాబా ఆశ్రమం సమీపంలోని నదిలో దూకి ఆత్మహత్య చేసుకున్నాడని పోలీసులు తెలిపారు. డాక్టర్ ఎస్ అయ్యప్పన్ మూడు రోజుల క్రితం తన ఇంటి నుండి బయటకు వెళ్లారు. అతను తిరిగి రాకపోవడంతో, అతని కుటుంబ సభ్యులు పోలీసులకు కనిపించడం లేదని ఫిర్యాదు చేశారు. తరువాత పోలీసులు గాలింపులు చేపట్టగా కావేరి నదిలో ఆయన మృతదేహం కనిపించింది. మృతదేహాన్ని పోస్ట్‌మార్టం కోసం మైసూర్‌లోని కెఆర్ ఆసుపత్రికి తరలించారు. మరణానికి కారణం ఇంకా స్పష్టంగా తెలియలేదు.

# సేవాభావానికి పెట్టింది పేరు వారు

### ఆస్పత్రుల్లో నిరంతర సేవల్లో నర్సులు.. మే12న అంతర్జాతీయ నర్సుల దినోత్సవం

సేవాభావానికి సిస్టర్స్ పెట్టింది పేరు. ఆస్పత్రుల్లో రోగులకు సేవలు చేయడంలో నిరంతరాయంగా వారు చేస్తున్న కృషి అభినందనీయం. మే 12 అంతర్జాతీయ నర్సుల దినోత్సవం. ఆధునిక నర్సింగ్ స్థాపకురాలిగా పరిగణించబడే ఫ్లోరెన్స్ నైటింగేల్ (1820-1910) పుట్టినరోజున అంతర్జాతీయ నర్సుల దినోత్సవాన్ని జరుపుకుంటారు. ఆరోగ్య సంరక్షణ రంగంలో నర్సుల కృషి మరువలేనిది. ఆరోగ్య సంరక్షణ రంగంలో నర్సులు సమాజానికి అందించే విలువైన సేవను గుర్తుంచు కోవడానికి మే 12న అంతర్జాతీయ నర్సుల దినోత్సవంగా పాటిస్తారు. ఈ సంవత్సరం నర్సుల దినోత్సవ సందేశం 'మన నర్సులు - మన భవిష్యత్తు : నర్సుల సంరక్షణ ఆర్థిక వ్యవస్థలను బలపరుస్తుంది' గా పిలుపునిచ్చారు. అధికారికంగా నర్సులను, వారి సహకారాన్ని గుర్తించే గౌరవించడానికి మే 12ను 1974లో అధికారికంగా ప్రపంచవ్యాప్త వేడుకగా ప్రకటించారు. భారతదేశ ఆరోగ్య సంరక్షణ రంగానికి మలయాళీ నర్సుల సహకారం ప్రత్యేకమైనది. వారి అంకితభావం, కరుణతో, మలయాళీ నర్సులు స్వదేశంలో మరియు విదేశాలలో సమానంగా అంగీకరించబడ్డారు. క్లిష్ట పరిస్థితులలో కూడా, ప్రపంచవ్యాప్తంగా ఉన్న అనేక ఆసుపత్రులు, ఆరోగ్య కేంద్రాలలో వారు కరుణతో కూడిన సేవలను అందిస్తారు. కేరళకు చెందిన నర్సులు గల్ఫ్ దేశాల నుండి యునై-టె-డ్ స్టేట్స్, యూరప్‌కు సేవలను అందిస్తున్నారు. కోవిడ్ మహమ్మారి సమయంలో మలయాళీ నర్సుల సేవను ప్రపంచం మొత్తం గుర్తించింది. నిపా వైరస్‌తో మరణించిన సిస్టర్ లిని పుతుస్సేరి మలయాళీలకు గర్వకారణం, బాధాకరమని అనేకమంది పేర్కొంటు-



ఆలోచన 20వ శతాబ్దం మధ్యలో రూపుదిద్దుకోవడం ప్రారంభమైంది. 1953లో, యుఎస్ ఆరోగ్య, విద్య మరియు సంక్షేమ శాఖ అధికారిణి డోరతీ సదర్లాండ్ ఈ ఆలోచనను అధ్యక్షుడు డ్వైట్ డి. ఐసెన్‌హోవర్‌కు ప్రతిపాదించారు. కానీ ఆ సమయంలో దానిని ఆమోదించలేదు. అయితే 1965లో ఇంటర్నేషనల్ కౌన్సిల్ ఆఫ్ నర్సస్ (ఐసిఎన్) మే 12న అంతర్జాతీయ నర్సుల దినోత్సవంగా నిర్వహించడం ప్రారంభించింది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న నర్సులను న్నారు. వారి అంకితభావం, ఓర్పు, ప్రేమపూర్వకంగా పేషెంట్ల బాధ నుండి ఉపశమనం అందిస్తున్న మలయాళీ నర్సులకు అనేక ఉదాహరణలు ఉన్నాయి. సంక్షోభ సమయాల్లో ఆదుకున్నందుకు, రోగులను జాగ్రత్తగా చూసుకున్నందుకు, ఆసుపత్రి నుండి డిశ్చార్జ్ అయినప్పుడు చిరునవ్వుతో వీడ్కోలు పలికినందుకు ధన్యవాదాలు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న నర్సులందరికీ నర్సుల దినోత్సవ శుభాకాంక్షలు అంటూ నెటిజన్లు సోషల్ మీడియాలో పేర్కొన్నారు.

# చెరువుల సుందరీకరణలో నాణ్యత ప్రమాణాలు పాటించలేదు

## చెరువుల సుందరీకరణలో భారీ అవినీతి జరిగింది

### ఈ ప్రాంత చెరువుల అభివృద్ధి విషయం ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తాం : నవారు మల్లారెడ్డి



**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అల్మాస్గూడ పరిధి పోచమ్మకుంట, కోమటికుంటలకి సంబందించిన అసంపూర్తిగా నిలిపేసిన సుందరీకరణ పనులను కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలసి పరిశీలించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నవారి మల్లారెడ్డి. కోమటికుంట, పోచమ్మకుంటలకి సంబంధించి సుందరీకరణ, వాకింగ్ ట్రాక్ పేరుతో ఒక్కో చెరువుకి కోటి రూపాయల నిధులు కేటాయిస్తున్నట్లు మహేశ్వరం ఎంఎల్ఏ సబితా ఇంద్రారెడ్డి మంత్రిగా ఉన్న సమయంలో 2021, 2023 వ సంవత్సరంలో కోమటికుంట చెరువుకి హెచ్ఎండిఏ నిధులు 2కోట్ల యాభై లక్షల రూపాయలు కేటాయిస్తున్నట్లు గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఫౌండేషన్ స్టోన్స్ వేసి రెండు చెరువులకు చుట్టూ నామ మాత్రంగా భవన నిర్మాణ వ్యర్దాలతో, చెత్తా చెదారాల తో బండ్ (కట్ట) వేశారని, వాకింగ్ ట్రాక్ పూర్తి కాలేదని, సుందరీకరణ పేరుతో అవినీతి జరిగిందని, అసంపూర్తిగా ఉన్న సుందరీకరణ పనులను స్థానిక ఎంఎల్ఏ పట్టించుకోకపోవటంతో ఈ చెరువుల పక్కన ఉన్న వివిధ కాలనీల ప్రజలు మురుగు వాసన భరించలేక మరోవైపు దోమల బెడదతో తీవ్ర ఇక్కట్ల పాలవుతున్నారని, దాదాపు నాలుగు సంవత్సరాల క్రితం మొదలు పెట్టిన సుందరీకరణ పనులు ఇప్పటికి పూర్తి చేయకపోవటం దారుణమని స్థానిక ఎంఎల్ఏ, స్థానిక బిఆర్ఎస్ నేతల నిర్లక్ష వైఖరి వల్లే ఈ సుందరీకరణ, వాకింగ్ ట్రాక్ పనులు ఆగిపోయాయి అనే విషయం ప్రజలందరికి అర్థమవుతోందని, అయితే ఈ బండ్ వేయటంలో ఏ మాత్రం నాణ్యతా ప్రమాణాలు పాటించలేదు సరైన మట్టి అంటే మొరం వేసి చుట్టూ బండ్ వేస్తే చాలా బాగుంటుంది, కానీ సంబంధిత కాంట్రాక్టర్ కట్ట వేయటానికి పనికి రాని భవన నిర్మాణ వ్యర్ధాలు, చెత్త చెదారం వాడటం, చెరువుల చుట్టూ బండ్ (కట్ట ) వేయటం వల్ల

పైన నుండి వచ్చే వరద నీరు చెరువులోకి సాఫీగా రాకుండా అయిందని, సంబంధిత కాంట్రాక్టర్ నాలుగు సంవత్సరాలు దాటినా సుందరీకరణ పనులు పూర్తి చేయకపోవటంలో ఆంతర్యం ఏమిటో అర్థం కావటం లేదని, గత రెండు సంవత్సరాల క్రితం మేము కాంగ్రెస్ పార్టీ తరపున ఈ కోమటి కుంట, పోచమ్మకుంటలకి సంబంధించి సుందరీకరణ పనులు సక్రమంగా జరగటం లేదని నాణ్యతా ప్రమాణాలు పాటించకుండా స్థానిక బిఆర్ఎస్ కార్పొరేటర్లతో కుమ్మక్కై అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నారని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కి దృష్టికి తీసుకెళ్లి ఒక వినతి పత్రం ఇవ్వటం జరిగిందని, ఈ రెండు చెరువుల సుందరీకరణకు ఎంత నిధులు కేటాయించారు, కాంట్రాక్టర్ కి ఇప్పటికి ఎంత డబ్బులు (బిల్స్)విడుదల చేసారు అనే విషయం మాకు స్థానిక అధికారులు తెలపటం లేదని, స్థానిక ఎంఎల్ఏ, బిఆర్ఎస్ పార్టీ నేతల వల్ల ఈ సుందరీకరణ పనులు అయ్యే పని కాదని తెలిపోయింది కాబట్టి మేము కాంగ్రెస్ పార్టీ తరపున బాధ్యత తీసుకొని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం హైడ్రాబాద్ చుట్టుపక్కల శివారు ప్రాంతాల్లో ఉన్న చెరువులను, కుంటలను కాపాడాలని ప్రత్యేక శద్ధతో ఉన్నారు కాబట్టి తప్పకుండా స్పెషల్ ఫండ్ తీసుకువస్తామని అల్మాస్ గూడ గ్రామ పరిధిలోని పోచమ్మకుంట, కోమటికుంటలకి సంబంధించి అసంపూర్తిగా ఉన్నటువంటి సుందరీకరణ, వాకింగ్ ట్రాక్ నిర్మాణాలు త్వరలో ఎలాంటి అవినీతి అక్రమాలకు తావులేకుండా వెంటనే పూర్తి చేసేలా మహేశ్వరం నియోజక వర్గ ఇంచార్జ్ కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి దృష్టికి తీసుకెళ్లి రంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ మంత్రి శ్రీధర్ బాబుతో ఈ పనులు అయ్యేలా మేము కాంగ్రెస్ పార్టీ తరపున ఒత్తిడి తెస్తామని నవారు మల్లారెడ్డి తెలియచేస్తున్నాం. ఈ కార్యక్రమంలో రామిడి శ్రీనివాసరెడ్డి, దిండు శ్రీనివాస్ గౌడ్, మల్గారి శ్రీధర్ రెడ్డి, వంశీ, చంద్రం, లక్ష్మయ్య గౌడ్, సత్తిరెడ్డి, కొండయ్య, విద్యాసాగర్, సుదీర్ తదితరులు పాల్గొన్నారు.

# మైలార్‌దేవ్‌పల్లిలోనే ఎమ్మెల్యే, కార్పొరేటర్ ఉన్నా ప్రజా సమస్యలు గాలికి

**గండిపేట్(క్రైం మిర్రర్):** మైలార్‌దేవ్‌పల్లి డివిజన్‌లోనే ఎమ్మెల్యే, కార్పొరేటర్ ఉన్నా ప్రజా సమస్యలు గాలికి వదిలేశారని మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఎస్.వెంకటేష్ కురుమ అన్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జ్, యువ నాయకుడు పట్లోళ్ల కార్తిక్‌రెడ్డి ఆదేశాల మేరకు సోమవారం మైలార్‌దేవ్‌పల్లి మెయిన్ గ్రామంలో స్థానిక బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ డివిజన్ మెయిన్ విలేజ్‌లోని ఉమ్మడి హనుమాన్ దేవాలయం వీధులలో ఎక్కడ చూసినా డ్రైనేజీనీరు ఏరులై పారుతున్నాయన్నారు. జలమండలి అధికకారులు చూసిచూడనట్లు గాలికి వదిలేస్తున్నారన్నారు. అలాగే ఎండలు మండిపోతున్న తరుణంలో బావులు ఎండిపోయి మంచినీళ్లు రాక అలమటిస్తున్న ప్రజలకు కనీసం ట్యాంకర్ల ద్వారా మంచినీరు అందించాలన్న ఆలోచననే అధికారులకు లేదన్నారు. విషయాన్ని జలమండలి అధికారులకు ఫిర్యాదు చేసేందుకు ప్రయత్నించిన ఏ ఒక్కరు అందుబాటులోకి రావడం లేదని స్థానిక ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారన్నారు. ప్రజా ప్రతినిధులు



సైతం పట్టించుకోవడం లేదని ప్రజలు వెల్లడిస్తున్నారు. నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలిచి, రెండు సార్లు కార్పొరేటర్లుగా గెలిచిన వారు మైలార్‌దేవ్‌పల్లిలో ఉన్నా ప్రజల సమస్యలను మాత్రం పరిష్కరించడంలో ఏమాత్రం ఆసక్తి చూపడం లేదన్నారు. రెక్కాడితే గానీ డొక్కాడని నిరుపేదలు ఎక్కువగా నిసించే మైలార్‌దేవ్‌పల్లి డివిజన్‌ని ఇప్పటికైనా సంబంధిత అధికారులు సమస్యలు పరిష్కారించాలని కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు నోముల రాముయాదవ్, యూత్ అధ్యక్షులు అక్కెం రఘు యాదవ్, మైసిరెడ్డి, రాజేష్‌యాదవ్, అరుణ్‌ముదిరాజ్, చిరంజీవి, కొంపల్లి జగదీష్ నేత, ఆపో్క రాజు నేత, భగవాన్‌దాస్, ప్రవీణ్, వెంకటరమణ, అశోక్‌కుమార్, సందీప్, భాస్కర్ నేత, సునీల్, సరికొండ దుర్గేష్, భూదేవి, సరిత, అరుణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# సంజీవని వనాన్ని సందర్శించిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని గుర్రంగూడలో నిర్మితమైన సంజీవని వనంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి దృష్టికి రావడంతో ఎమ్మెల్యే ఆకస్మికంగా వనాన్ని సందర్శించి, అక్కడి పరిస్థితిని సమీక్షించారు. ప్రజల నుండి నేరుగా సమాచారం తీసుకుంటూ వనంలో నెలకొన్న సమస్యలను అధికారులతో చర్చించి, వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పారిశుద్ధ్యం, పార్క్ నిర్వహణ, వనంలో సౌకర్యాల విషయంలో ప్రజల అభ్యంతరాలను సీరియస్‌గా పరిగణలోకి తీసుకున్నారు. ఈ సందర్భనలో బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు రామిడి రామిరెడ్డి, గుర్రం సాయికిరణ్ రెడ్డి, మాజీ కోఆప్షన్ సభ్యుడు సమైక్య జ్యోతి అశోక్ తదితరులు పాల్గొన్నారు.



# అర్ధరాత్రి దాటిన విచ్చలవిడిగా మద్యం అమ్మకాలు

### ఉప్పర్‌పల్లి గంగాభవాని బార్ అండ్ రెస్టారెంట్ వెనుక నుంచి మద్యం అమ్మకాలు

### పట్టించుకోని అధికారులు మందు బాబుల ఆగడాలు రోజు రోజుకు అధికం



గండిపేట్(క్రైం మిర్రర్): రాజేంద్రనగర్ ఉప్పర్‌పల్లి గంగా భవనా బార్ అండ్ రెస్టారెంట్‌లో అర్థరాత్రి అయినా అధిక ధర లకు మద్యం విక్రయిస్తున్నారు. యద్దేశ్చంగా మద్యం అమ్మకాలు జరుగుతున్నా అధికారులు మాత్రం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. ఒకప్పుడు బెల్ట్ షాపులు గ్రామానికి రెండు మూడు భయంభయంగా నిర్వహించే వారు కానీ ఇప్పుడు బార్ యజమాన్యం మాత్రం బార్ వెనకాల ఉన్న షెల్టర్ లేపి మరి విచ్చలవిడిగా అర్థరాత్రి మద్యం అమ్మకాలు జరుపుతున్నారు. వైన్సులు రాత్రి 11 గంటలకు మూసి వేయడంతో మందుబాబులు బార్ షాపుల్లో కొనుగోలు చేయడానికి వచ్చి తరుచూ గోడవలు సృష్టిస్తున్నారు. అర్థరాత్రి సమయంలో మద్యం తాగి మందుబాబులు రోడ్‌పై హంగామా సృష్టిస్తున్నారు. ఇతర కుటుంబాలకు ఇబ్బందులు కలిగేలా వ్యవహరిస్తున్నారు. అధికారులు మాత్రం చోద్యం చూస్తున్నారని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా గంగా భవాని బార్ యజమాన్యం పై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.




# గీత గణేషన్ సిల్వర్ జూబ్లీ కార్యక్రమంలో మహాదేవ్ ట్రస్ట్ సేవలు

### సాంఘిక కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటున్న మహదేవ్ ట్రస్ట్ సేవా సమితి

### సేవా కార్యక్రమాలు చేయడమే ప్రధాన ధ్యేయం.... మహదేవ్ ట్రస్ట్

### భవిష్యతులో నిరుపేదలకు అందుబాటులో ఉండే విధంగా అడుగులు

**కూకట్ పల్లి,మే 12 (క్రైమ్ మిర్రర్) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంచే గుర్తించబడ్డ మహాదేవ సేవ ట్రస్ట్ పలు ఉత్సాహక కార్యక్రమాలు చేపడుతున్నారు. అందులో భాగంగానే ఉత్తర సెంటర్ ఫర్ పర్ఫార్మింగ్ ఆర్ట్స్ వారి 25వ వార్షికోత్సవ కార్యక్రమంలో మహాదేవ్ సేవా ట్రస్ట్ ఉత్తర సెంటర్ ఫర్ పర్ఫార్మింగ్ ఆర్ట్స్ ఫౌండర్ గీతా గణేషన్ సిల్వర్ జూబ్లీ కార్యక్రమం రవీంద్ర భారతి లో ఘనంగా నిర్వహించారు . ఈ కార్యక్రమనికి వాలంటరీగా మహాదేవ్ సేవా ట్రస్ట్ కమిటీ సభ్యులు సేవలందించారు. వాలంటీర్ గా సేవ చేసుకునే అవకాశం ఇచ్చినందుకు వారికి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ట్రస్ట్ సభ్యులు మాట్లాడుతూ ఈ జనరేషన్ వారు మన భారత సంస్కృతిని మర్చిపోతున్న తరుణంలో ఫౌండర్ గీతా గణేశన్ పిల్లలకు భారత సంస్కృతి భరత నాట్యం నేర్పించడం చాలా మంచి విషయం, తల్లిదండ్రులు కూడా పిల్లలను ప్రోత్సహించడం చాలా గర్వకారణం, వీళ్ళందరికీ ట్రస్ట్ తరపున నమస్కారములు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా సముద్రాల వేణుగోపాల చారి, సినీ యాక్టర్స్ తనికెళ్ల భరణి, వినయ్ వర్మ తదిరులు పాల్గొన్నారు. ట్రస్ట్ సభ్యులు వేముల రాకేష్, మాధవరావు, కొండపల్లి రాకేష్, హరి కురునాథ్ ,శివరాజు, సుజాత, ప్రసన్న, సునీత తదిరులు పాల్గొన్నారు.

# మద్యం మత్తులో వ్యక్తి మృతి



గండిపేట్(క్రైం మిర్రర్): గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైన సంఘటన అత్తాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం రాంబాగ్ మల్లయ్య టవర్స్ వద్ద ఓ గుర్తు తెలియని వ్యక్తి పడి ఉన్నట్లు సమాచారం అందిందన్నారు. సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించగా అతు అప్పటికే మృతి చెంది ఉన్నాడన్నారు. స్థానికంగా వాకాబు చేయగా కిషన్‌బాగ్‌కు చెందిన రవిగా గుర్తించడం జరిగిందన్నారు. రవి లేబర్‌గా పని చేస్తూ మద్యానికి బానిసై ఇంటికి కూడా వెళ్లలేక ఉంటున్నాడన్నారు. మద్యం సేవించి మూడు రోజులు ఏమి తినక నిరసించిపోయి మత్తులో మృతి చెంది ఉండాలని పోలీసులు భావిస్తున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# మొబైల్ వాహనంలో టెస్టులు - అపర్ణ కుమారి

### ఎ ఐ సి టి సి ద్వారా హెచ్.ఐ.వి పరీక్షలు

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** మొబైల్ ఐసిటిసి ద్వారా నిర్వహించే హెచ్ఐవి ఎయిడ్స్ పరీక్షలకు విశేష స్పందన వస్తుందని కౌన్సిలింగ్ అధికారి అపర్ణకుమారి తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశాలతో నల్లగొండ డిప్యూటీ డిఎంహెచ్ వో వేణుగోపాల్ రెడ్డి పర్యవేక్షణలో, డిపి ఎం ఓ సుధాకర్ సారథ్యంలో జిల్లా వ్యాప్తంగా మొబైల్ ఐ సి టి సి ద్వారా హెచ్ఐవి ఎయిడ్స్ టెస్టులు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా చిట్యాల పట్టణంలోని మున్సిపాలిటీ కార్యాలయం వద్ద మొబైల్ వాహనంలో టెస్టులు నిర్వహించారు. కౌన్సిలర్ అపర్ణకుమారి మాట్లాడుతూ మొబైల్ ఐ సి టి సి సేవలకు విశేష స్పందన లభిస్తుందని హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులు అధైర్య పడకుండా ఎప్పటికప్పుడు పరీక్షలు చేసుకొని మందులు వాడాలని తెలిపారు. ప్రజలు హాస్పిటల్ కి వెళ్లకుండా వారి వద్దకే పరీక్షలు టెస్టులు చేసే విధానాన్ని అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని టెస్టులు చేయించుకుని నిర్ధారణ అయినవారికి మందులు అందించి ఎప్పటికప్పుడు పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్.టి తిరుమలా చారి, ఎల్. డబ్ల్యూ ఎస్ వర్కర్ ప్రియాంక పాల్గొన్నారు.



# ప్రజల సమస్యలపై అధికారులు చిత్తశుద్ధితో వ్యవహరించాలి

## మణికొండ మున్సిపల్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సీతారాం ధూళిపాళ

గండిపేట్(క్రైం మిర్రర్): ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై అధికారులు చిత్తశుద్ధితో వ్యవహరించాలని మణికొండ మున్సిపల్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సీతారాం ధూళిపాళ అన్నారు. గుడ్ మార్నింగ్ మణికొండ పేరిట భారత రాష్ట్ర సమితి పార్టీ నాయకులు సోమవారం నెక్నాంపూర్ పరిధిలోని అల్కాపూర్ రోడ్ నెంబర్%-%2, 3 పరిసర ప్రాంతాల ప్రజలతో మమేకమై వారు ఎదుర్కొంటున్న స్థానిక సమస్యల సేకరణ చేపట్టారు. కంచే చేను మేస్తే అన్న సామెతకు అనుగుణంగా హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్స్ పని చేస్తుందని స్థానికులు అభిప్రాయపడుతున్నారన్నారు. పలుకుబడి, పరిచయాలు ఉన్న వారికేమో కావాల్సినంత నీరు, లేని వారికి కనీసం తాగడానికి కూడా నీళ్ల కరువు చందంగా ఉందని వాపోయారు. తాగడానికి కూడా నీళ్లు అందించలేని హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్స్ బిల్లుల రూపంలో మాత్రం జనాల జేబులకు చిల్లులు వేస్తున్నారన్నారు. గతంలో ఉన్న అధికారుల చేతివాటం కారణంగా కొందరికి మంచినీళ్లు కొందరికి కన్నీళ్లు మిగిల్చారన్నారు. అల్కాపూర్ టౌన్‌షిప్‌లో ఇచ్చిన ప్రతి లైను కనెక్షన్‌పై సమగ్ర విచారణ జరపాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. 6 ఫిబ్రవరి 2025న పరోక్షంగా ప్రారంభించబడ్డ 2.5 ఎంఎల్‌డి స్పోర్ట్స్ పార్కులో నిర్మించిన మంచినీటి రిజర్వాయర్ నేటి వరకు అందుబాటులోకి రాకపోవడం అత్యంత సోచనీయం



అని మంచినీటి సమస్యకు పరిష్కారం కోసం 2.5 ఎంఎల్‌డి మంచినీటి రిజర్వాయర్‌ను తక్షణమే అందుబాటులోకి తేవాలన్నారు. మంచినీళ్లు సరిగ్గా రావడం లేదని ఫిర్యాదు చేయడానికి వెళ్లిన వారిని మర్రిచెట్టు దగ్గర ఉన్న హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్స్ డిపార్ట్‌మెంట్‌లో ఒక ఆఫీసర్ మునుముందు ఎలాంటి ఫిర్యాదు చేయమని వ్రాతపూర్వకంగా బాండ్ రాసి ఇవ్వమని కోరినట్లు తెలుస్తుందన్నారు. సేవాభావంతో ఉండవలసిన సంస్థ బెదిరింపు దోరణితో వ్యవహరించడం పూర్తిస్తాయిలో ఖండిస్తున్నామన్నారు. రోజు విడిచి రోజు తీసుకు వెళ్లవలసిన చెత్తను వారానికి ఒకసారి మాత్రమే తీసుకువెళ్లడం జరుగుతుందన్నారు. రోడ్ నెంబర్ 2,3లో పలు బహుళ అంతస్తు సముదాయాలు వెలసిన కారణంగా వాటికి అనుగుణంగా డ్రై నేజీ లైన్లు వేయవలసిన అవసరం ఉందన్నారు. జలమండలి అధికారులు సమస్యల పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి గుట్టమీది నరేందర్, అందె లక్ష్మణ్‌రావు, బొమ్ము ఉపేంద్రనాథ్‌రెడ్డి, ఏర్పుల శ్రీకాంత్, యాలాల కిరణ్, భానుచందర్, సుమనళిని, బొడ్డు శ్రీధర్, బాలాజీ తదితరులున్నారు.



## మిషన్ భగీరథ పనులను పర్యవేక్షించిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని గుర్రంగూడలో నిర్మితమైన మిషన్ భగీరథ ఓవర్‌హెడ్ వాటర్ ట్యాంక్ నిర్మాణ పనులను మహేశ్వరం ఎమ్మెల్యే, మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దాహార్తి తీర్చడానికి ముందస్తు చూపుతో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చొరవతో ఓవర్ ట్యాంకులు నిర్మిస్తే ఇప్పటికే నిర్మాణం పూర్తైనప్పటికీ ఇప్పటివరకు ప్రజలకు తాగునీటి సరఫరా ప్రారంభం కాకపోవడం దురదృష్టకరమని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు రామిడి రామిరెడ్డి, గుర్రం సాయి కిరణ్ రెడ్డి, కోఆప్షన్ సభ్యుడు సమైక్య జ్యోతి అశోక్, అధికారులు గుర్రం గూడా గ్రామానికి చెందిన పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీమంత్రి స్వర్గీయ నాయిని నరసింహారెడ్డి కి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్సీ కర్నే ప్రభాకర్



**హైదరాబాద్,మే 12(క్రైమ్ మిర్రర్):** తెలంగాణ భవన్‌లో జరిగిన మాజీ హోంమంత్రి, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు స్వర్గీయ నాయిని నరసింహారెడ్డి జయంతి కార్యక్రమానికి హాజరై వారి చిత్ర పటానికి నివాళులర్పించిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ,మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అధైర్య పడకు అండగా ఉంటాం

**ఆర్టిస్ట్ అసోసియేషన్ అధ్యక్షుడు పోలోజు శ్రీనివాస్ చారి.**

**చౌటుప్పల్,మే 12(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ పట్టణంలో, నారాయణపుర్ మండలాల ఆర్టిస్ట్ అసోసియేషన్ యూనియన్ సమావేశం అధ్యక్షులు పోలోజు శ్రీనివాసచారి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ఆర్టిస్టుల ( చిత్రకారుల) సమస్యలపై చర్చించి, ఐక్యతగా ముందుకు సాగుతూ మన సమస్యలను ప్రభుత్వానికి తెలియపరుస్తూ,మన హక్కులను నెరవేర్చుకుందామని మాట్లాడారు. ఆర్టిస్టు (చిత్రకారు) కళాకారులకు ప్రభుత్వ పనుల్లో ప్రాధాన్యత నివ్వాలని తీర్మానించారు.ఆర్టిస్ట్ కాళాకారులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, సమస్యలు అనారోగ్య సమస్యలు ఎవైనా సమస్యలుంటే యూనియన్ దృష్టికి తీసుకురావాలని,మన వంతుగా సహాయంతో పాటు,ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకెళ్లే ప్రయత్నం చేస్తామని ఆ కుటుంబానికి అండగా నిలుస్తామని తీర్మానించారు. సమావేశం అనంతరం యాదాద్రి భువనగిరి జిల్లా ఆర్టిస్ట్ యూనియన్ కార్యవర్గంలో ప్రచార కార్యదర్శి బాధ్యతల్లో ఉన్న పెద్దిరాజు అనారోగ్య బారిన పడి ఇంటి వద్ద విశ్రాంతి తీసుకున్న విషయాన్ని యూనియన్ సభ్యులు తెలుసుకొని మోటకొండూరు మండలం,ముత్తిరెడ్డి గ్రామంలోని వారి స్వగృహనికి వెళ్లి పెద్దిరాజు ఆరోగ్య పరిస్థితిని తెలుసుకొని పరామర్శించిన అనంతరం ఆర్టిస్ట్ యూనియన్ తరపున రూ. 2000 /- రూపాయల ఆర్థిక సాయంతోపాటు 25 కేజీల బియ్యాన్ని అధ్యక్షులు పోలోజు శ్రీనివాస్ చారీ చేతుల మీదుగా అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు దేవరకొండ పోతులూర చారి ,ప్రధాన కార్యదర్శి కొమిరె వెంకటేశం,కోశాధికారి గుర్రం సతోష్, ప్రధాన కార్యదర్శి మందుగుల శ్రీనివాసులు, ప్రచార కార్యదర్శి కుక్కల వేంకటేశం. తదితరులు పాల్గొన్నారు.






## మీ సేవా కేంద్రాల్లో ఆధార్ సేవల గండం

**అధికారులు స్పందించాలంటూ ప్రజల డిమాండ్**

**మిర్యాలగూడ, క్రైమ్ మిర్రర్ మే 12 :** పట్టణంలోని మీ సేవా కేంద్రాల్లో ఆధార్ సేవలు నిలిచిపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గత నాలుగు నెలలుగా నూతన ఆధార్ కార్డుల జారీ, ఆధార్ కార్డుల్లో మార్పులు, సవరణల సేవలు నిలిచిపోయినట్టు స్థానికులు చెబుతున్నారు.మిర్యాలగూడ పట్టణంలో ఎన్ఎస్పీ క్యాంపు, బిఎస్ఎన్ఎల్ కార్యాలయం, ప్రధాన తపాల కార్యాలయం, రెడ్డి కాలనీ, మండల పరిషత్ కార్యాలయాల్లో ఉన్న మీ సేవా కేంద్రాల్లో ఆధార్ ప్రక్రియ పూర్తిగా నిలిచిపోయింది. దీంతో ఆధార్ అవసరం ఉన్నవారు ఎటూ తేల్చుకోలేని స్థితిలో చిక్కుకున్నారు.ప్రస్తుతం విద్యా సంవత్సరం ప్రారంభం కావడంతో పాఠశాలల్లో ఎల్కేజీ చేరికల సమయంలో విద్యార్థుల ఆధార్ తప్పనిసరిగా కోరుతున్నారు. అయితే, ఇప్పటివరకు ఆధార్ కార్డు పొందని చిన్నారులకు పాఠశాలల్లో ప్రవేశం పెద్ద సమస్యగా మారింది. అంతేకాక, రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసే వారి నుంచీ, ప్రభుత్వ, ప్రైవేట్ సేవలకు ఆధార్ అవసరం ఉన్నవారిదాకా అందరూ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.గాంధీ నగర్‌కు చెందిన రామకృష్ణ (ఆర్కే) మాట్లాడుతూ, “2019లో నా వివాహం జరిగిన తర్వాత కొత్తగా రేషన్ కార్డు కోసం ప్రయత్నించాను. కానీ, ఆధార్ ప్రక్రియ జరగకపోవడంతో దరఖాస్తు కొనసాగించలేకపోయాను,” అని వాపోయారు.కేవలం పట్టణమే కాకుండా దామరచర్ల, వేములపల్లి, మాడ్గులపల్లి, అడివిదేవులపల్లి మండలాల ప్రజలు కూడా ఆధార్ కోసం మిర్యాలగూడలోని మీ సేవా కేంద్రాలకు వస్తున్నప్పటికీ నిరాశ కలగజేస్తున్నాయంటున్నారు. సేవలు అందకపోవడంతో ఖర్చు, శ్రమలు వృథా అవుతున్నాయి.ప్రజలు ఎదుర్కొంటున్న ఈ సమస్యపై సంబంధిత అధికారులు స్పందించి, మీ సేవా కేంద్రాల్లో ఆధార్ కార్డుల జారీ ప్రక్రియను వెంటనే పునఃప్రారంభించాలని స్థానికులు కోరుతున్నారు.





## అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సమస్యలకు శాశ్వత పరిష్కారాలు

**కమీషనర్ బి.శరత్‌చంద్ర**

గండిపేట్(క్రైం మిర్రర్): ప్రజలకు ఇబ్బందులు కలగకుండా అండర్ గ్రౌండ్ డ్రై నేజీ సమస్యలకు శాశ్వత పరిష్కారాలు చేయిస్తున్నామని బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ బి.శరత్‌చంద్ర సూచించారు. సోమవారం కార్పొరేషన్ పరిధిలోని సన్‌సిటీ ప్రధాన రహదారిలో బాలాజీ పాపలాల్ మిఠాయి షాప్ ముందు బౌండ్ ఫర్నీచర్ షోరూం వరకు రూ.49.50 లక్షలతో నూతన అండర్ డ్రై నేజీ పనులను చేపడుతున్నామన్నారు. ప్రస్తుతం ఉన్న లైన్‌ను తొలగించి కొత్త లైన్‌ను వేయనున్నామన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది ఉన్నారు.

## పల్లెచెరువు సమీపంలో రోడ్డు ప్రమాదం - ఇద్దరికి తీవ్ర గాయాలు



**గండిపేట్ : (క్రైమ్ మిర్రర్):** రాజేంద్రనగర్ సర్కిల్‌లోని మైలార్ దేవుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న పల్లెచెరువు సమీపంలో సోమవారం ఉదయం రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. అరంఘర్ నుండి చాంద్రాయణగుట్ట వైపు వెళ్తున్న ఒక కారు అదుపు తప్పి డివైడర్‌ను ఢీకొంది. ఘటన సమయంలో కారులో ఎయిర్‌బెలూన్లు ఓపెన్ అయినప్పటికీ, అందులో ప్రయాణిస్తున్న ఇద్దరు వ్యక్తులు తీవ్రంగా గాయపడ్డారు. గాయపడిన వారిని వెంటనే సమీపంలోని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ప్రమాదానికి గల కారణాలపై మైలార్ దేవుపల్లి పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

## ప్రజా ప్రభుత్వంలో మహిళలపై అక్రమ అరెస్టులా...!

**అందాల పోటీల కు అడ్డుపడతారని ఐద్వా నాయకుల అక్రమ అరెస్టులు**

**మహిళా సంఘం నాయకురాలు బత్తుల జయమ్మ**

చౌటుప్పల్, క్రైమ్ మిర్రర్: దేశం ఒక ప్రక్క ఉగ్రవాద దాడులతో అతలాకుతలమవుతుంది. అదేవిధంగా తెలంగాణ రాష్ట్రం అప్పుల ఊబిలో ఉంటే రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం హైదరాబాదులో ప్రపంచ సుందరి అందాల పోటీలు నిర్వహించడం మహిళల విలువలను దిగజార్చే విధంగా వ్యవహరిస్తుందని మహిళా సంఘం నాయకురాలు బత్తుల జయమ్మ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం.(ఐద్వా) అందాలకు పోటీలకు వ్యతిరేకంగా కార్యక్రమాలు నిర్వహిస్తారని ముందస్తు చర్యగా చౌటుప్పల మహిళా సంఘం నాయకురాలను ముందస్తుగా అక్రమ అరెస్టులు చేయడం హేయమైన చర్య అని పేర్కొన్నారు. అక్రమ అరెస్టులు చేయడం ప్రభుత్వ చేతకానితనమని మహిళా సంఘం నాయకురాలు బత్తుల జయమ్మ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు అనేక హామీలు ఇచ్చి అధికారం రాగానే హామీలను మరిచారని అన్నారు. ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.



# బీసీ చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడిగా వంగ అరుణ్ కుమార్ గౌడ్



చేవెళ్ల (క్రైమ్ మిర్రర్ ):తెలంగాణ రాష్ట్ర బీసీ చైతన్య వేదిక అధ్యక్షుడిగా వంగ అరుణ్ కుమార్ గౌడ్ ను నియమించినట్లు బీసీ చైతన్య వేదిక జాతీయ అధ్యక్షుడు వీరవల్లి శ్రీనివాస్ తెలిపారు.హైదరాబాదులో బీసీ సాధికారత సంస్థ భవన్ లో బీసీ చైతన్య వేదిక తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సమావేశం జరిగింది.ఈ సందర్భంగా బీసీ చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు వంగ అరుణ్ కుమార్ గౌడ్ గారు మాట్లాడుతూ... రాష్ట్రంలో బీసీలను చైతన్య పరచి బలమైన ఉద్యమం నిర్మిస్తామన్నారు.ఉద్యమాల ద్వారనే హక్కులు,ఆత్మ గౌరవం స్వయం పాలన సాధ్యమౌతుందని ,బీసీలు సామాజికంగా విద్య,ఆర్థిక,రాజకీయ రంగాలల్లో అభివృద్ధి చెందాలన్నారు.ఇటీవల గత నెల 30న కేంద్ర ప్రభుత్వం జనగణనలో బీసీ కుల గణన చేస్తామని ప్రకటించడాన్ని బీసీ చైతన్య వేదిక స్వాగతిస్తున్నారు. కులగణకు సంబంధించి స్పష్టమైన రూట్ మ్యాప్ విడుదల చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.విద్య,ఉద్యోగ స్థానిక సంస్థలలో 42% రిజర్వేషన్ కోసం తెలంగాణ అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపారు.కేంద్ర ప్రభుత్వం 9వ షెడ్యూల్లో చేర్చి పార్లమెంటులో బీసీల కోసం 42% రిజర్వేషన్ చట్టం వెంటనే చేయాలని కోరారు.రాజ్యాంగ వ్యతిరేకమైన ఇ.డబ్ల్యు. ఎస్. రిజర్వేషన్ తెలంగాణ రాష్ట్రంలో రద్దు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రాష్ట్ర ప్రభుత్వం విద్య,ఉద్యోగ స్థానిక సంస్థలలో 42% రిజర్వేషన్ కోసం అసెంబ్లీలో తీర్మానం చేసి,కేంద్రానికి పంపించి చేతులు దులుపుకోకుండా 42% రిజర్వేషన్ తోనే స్థానిక సంస్థలలో ఎన్నికలు నిర్వహించాలి,ప్రభుత్వ కాంట్రాక్ట్ వృత్తిలో కూడా 42% రిజర్వేషన్ బీసీలకు చట్టం చేయాలి.కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం బీసీలకు బడ్జెట్లో 42% నిధులు కేటాయించి,నామినేటెడ్ పదవులలో బీసీలకు 42% ఇచ్చి తన చిత్తశుద్ధిని చాటుకోవాలని వారు తెలిపారు.కేంద్ర ప్రభుత్వం చట్ట సభలలో మహిళలకు 33% రిజర్వేషన్ చట్టం చేసింది.అందులో కూడా బీసీ మహిళలకు సబ్కోట కావాలని కేంద్ర ప్రభుత్వానాకి డిమాండ్ చేశారు.ఇటీవల మహాత్మ జ్యోతిబా పూలే సినిమా వస్తే సెన్సార్ పేరుతో అడ్డుకోవడం సిగ్గుచేటు.బహుజనులందరు కుటుంబ సమేతంగా మహాత్మ పూలే సినిమాను వీక్షించాలని పిలుపునిచ్చారు.ఈ రోజుకు చరిత్రలో గొప్ప రోజు 1888 మే 11వ తేదిన 5 లక్షల మంది ప్రజలు కరతలధ్వనుల మధ్య జ్యోతిబా పూలేకు “మాహాత్మ” బిరుదు ఇచ్చారు, ఇప్పటికీ, ఎప్పటికీ జ్యోతిబా పూలే ఒక్కడే నిజమైన మహాత్ముడు. మహాత్మ జ్యోతిబా పూలే, మాతా సావిత్రి బాయి పూలే దంపతులకు కేంద్ర ప్రభుత్వం “భారత రత్న” బిరుదును ప్రదానం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

అనంతరం బీసీ చైతన్య వేదిక స్టేట్ ప్రెసిడెంట్ గా నియమించిన జాతీయ అధ్యక్షులు వీరవల్లి శ్రీనివాస్ గారికి ఆయన కృతజ్ఞత తెలిపారు.ఈ కార్యక్రమంలో బీసీ చైతన్య వేదిక జాతీయ ప్రధాన కార్యదర్శులు సింధూ నాగేశ్వర రావు యాదవ్,తన్నీరు రమణయ్య,కుడిపుడి ఉమామహేశ్వర రావు,బీసీ మేధావుల వేదిక నాయకులు అక్కల బాబు గౌడ్, ప్రజా కవి జన జ్వాలా రాధా కృష్ణ, బి.సి.సి.ఇ. కార్యదర్శి ఇంద్రవెల్లి రమేశ్ బి.ఎస్.ఐ. నాయకులుడివివి సత్య నారాయణ, లాలు నాయక్, రేణుక, దీపాదేవి, ధనుజయ చారి , వాసంశెట్టి శ్రీనివాస్,వల్లేపు వెంకటేష్, కొప్పుశెట్టి వెంకటేశ్వర రావు, వీరంకి ఆంజనేయులు గౌడ్, బి.సి. చైతన్య వేదిక నాయకులుఆంజనేయులు గౌడ్, సోమ భాస్కర్, విద్యార్థి నాయకులు ఎలగాని వెంకటేష్, రాజశేఖర్ గౌడ్, సురేష్ గౌడ్, మరియు తదీతరులు పాల్గొన్నారు.



## సింగపంగ మమత - నరేష్ కు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు

**సంస్థాన్ నారాయణపూర్, మే 12(క్రైమ్ మిర్రర్):** జన్మదిన వేడుకలు జరుపుకుంటున్న సింగపంగ మమత - నరేష్ గారికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు. ఇలాంటి జన్మదిన వేడుకలు, మరెన్నో జరుపుకోవాలని, నిండు నూరేళ్లు ఆనందంగా జీవించాలని, కోరుకుంటూ కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు, జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు...

## పేద బ్రాహ్మణులకు స్వయంపాకం కిట్ల పంపిణీ



గండిపేట్, (క్రైమ్ మిర్రర్): వైశాఖ పౌర్ణమిని పురస్కరించుకొని అరుణాచల సేవా సత్సంగ్, మణికొండ వారు 100 మంది పేద బ్రాహ్మణులకు, దేవాలయ వర్కర్స్ కు స్వయంపాకం కిట్లను అందజేశారు. ఈ కార్యక్రమానికి మాజీ కౌన్సిలర్ రామకృష్ణారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ.. అరుణాచల సేవా సత్సంగ్ సంస్థ వారు ముందుకు వచ్చి ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం హర్షణీయమన్నారు. ఇలాంటి మరిన్ని కార్యక్రమాలను చేపట్టాలని పిలుపునిచ్చారు. అనంతరం సత్సంగం వారు చేస్తున్న చలివేంద్రం, అన్నదానం, గోశాల సేవా కార్యక్రమాల గురించి అడిగి తెలుసుకొని వారికి వారిని ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో నార్సింగి మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఏర్పుల కుమార్, గంగాధర్ స్థానికులు పాల్గొన్నారు

## బీజేపీ బలోపేతమే ప్రధాన ఎజెండా

### పార్టీ జిల్లా సంరక్షణ ప్రబారి కంజర్ల ప్రకాష్

**గండిపేట్, (క్రైమ్ మిర్రర్):** భారతీయ జనతా పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆ పార్టీ జిల్లా సంరక్షణ ప్రబారి కంజర్ల ప్రకాష్ అన్నారు. మణికొండ మున్సిపాలిటీ పరిధిలో పార్టీ పిలుపు మేరకు మణికొండ మున్సిపాలిటీలో భారతీయ జనతా పార్టీ నూతన కమిటీ ఎన్నుకోవడానికి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరయ్యారు. భారతీయ జనతా పార్టీ కార్యకర్తల పేర్లను కమిటీ కోసం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు టి అంజన్ కుమార్ గౌడ్, మణికొండ మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ కొండకల్ నరేందర్ రెడ్డి, భారతీయ జనతా పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షులు బి.రవికాంత్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా కౌన్సిల్ మెంబర్స్ సి బీరప్ప, మాజీ కోఆప్షన్ మెంబర్ జై సిద్ధప్ప, కౌన్సిలర్ వందన నాగేష్, మాజీ కో ఆప్షన్ మెంబర్ జె లక్ష్మి, మహిళా మోర్చా అధ్యక్షురాలు అనిత అప్పల, సి సంగీత, ఈ సుజాత, ఓబీసీ మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యులు బి శివ కుమార్, ఈ నర్సింగ్ రావు, పి సత్యనారాయణ, బి శంకర్, ఎం గణేష్, ఈ జ్ఞానేశ్వర్, జి వినోద్, రేఖ ఆనందరావు, శంకర్ సింగ్, ఓర్స్ మధు, బాలకృష్ణ, ఏ రాములు, భీమ్ రెడ్డి, బి శివ కుమార్, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





## మిర్యాలగూడ జర్నలిస్టుల ఆధ్వర్యంలో వీర జవాన్ కు నివాళులు

మిర్యాలగూడ, క్రైమ్ మిర్రర్ మే 12: భారత్ పాక్ యుద్ధంలో అమరుడైన వీర జవాన్ మురళి నాయక్ కు మిర్యాలగూడ జర్నలిస్టుల ఆధ్వర్యంలో సోమవారం రాత్రి కోవత్తులతో నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్టులు ఖాజా హమీదొద్దీన్ మాట్లాడుతూ భారత్ మాక్ యుద్ధంలో భారత్ పాక్ యుద్ధంలో శత్రువులను అంతం చేసేందుకు తమ ప్రాణాలను లెక్కచేయకుండా పోరాడారని కొనియాడారు ఆయన దేశానికి సేవ చేసిన సేవలు మరువలేనిది అన్నారు మురళి నాయక్ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఆయన పోరాటం వృదాపోదన్నారు. ఆయన కుటుంబానికి జర్నలిస్టులు అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు మహమ్మద్ అస్లాం, అయుబ్, వాడపల్లి రమేష్, నాజిమ్, మహేష్, నరేందర్ రెడ్డి, మట్టయ్య మందా సైదులు, జయరాజు, శ్రీను, లక్ష్మణ్, జంగా లక్ష్మణ్, బాలాజీ,కట్టా బాబు, హరీష్, భాస్కర్, నాగచారి, రమేష్, మందా లక్ష్మణ్, వెంకట్, శివ యాదవ్, నాగభూషణం, సుదర్శన్, నరసింహ, రాయించి నాగేష్, ఇటికాల శివ, ఉమర్ రఫీ, భరత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు ఘన సన్మానం

### లింగోజిగూడెంలో బడిబాట కార్యక్రమం... విద్యార్థులను సన్మానించిన ప్రధానోపాధ్యాయులు కూరెళ్ల శ్రీనివాస్




**చౌటుప్పల్, క్రైమ్ మిర్రర్:** ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య అందుతుందనే నినాదాన్ని నిజం చేస్తూ 2024 -25 విద్యా సంవత్సరం పదో తరగతి వార్షిక పరీక్షలలో చౌటుప్పల్ మండలం, లింగోజిగూడెం గ్రామంలోని జడ్.పి.హెచ్.ఎస్ విద్యార్థులు 100% ఉత్తీర్ణత సాధించటంతో సోమవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థులను, వారి తల్లి దండ్రులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు కూరెళ్ళ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు ఘనంగా సన్మానించారు. పదిలో ఉత్తమ ఫలితాలు సాధించి విద్యార్థులు గ్రామానికి, పాఠశాలకు మంచి పేరు తీసుకొచ్చారని విద్యార్థులను అభినందించారు. గ్రామంలోని ప్రతి ఒక్కరు వారి పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చదివించి పాఠశాలలను బలోపేతం చేయడంలో భాగస్తులు కావాలని ప్రధానోపాధ్యాయులు కూరెళ్ల శ్రీనివాస్ కోరారు. రానున్న విద్యా సంవత్సరంలో ఇంతకు మించి ఉత్తమ ఫలితాలు సాధించగలరని ఆశిస్తున్నామని గ్రామ పెద్దలు తెలియజేశారు.

**లింగోజిగూడెంలో బడిబాట కార్యక్రమం...**

లింగోజిగూడెం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు సోమవారం బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉపాధ్యాయులు గ్రామంలో ఇంటింటికి విద్యార్థులను మన ఊరి పాఠశాలలో చేర్పించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలో ఆంగ్ల మాధ్యమంలో నాణ్యమైన విద్య, ఉచిత పాఠ్య, నోట్ పుస్తకాలు, డిజిటల్ తరగతులు, విశాలమైన తరగతి గదులు స్కూల్ యూనిఫామ్, మధ్యాహ్న భోజన పథకం, చక్కటి క్రీడాస్థలంతో పాటు , బోధనలో అనుభవం కలిగిన ఉపాధ్యాయులు ఉన్నారని ప్రధానోపాధ్యాయులు కూరెళ్ళ శ్రీనివాస్ తెలియజేశారు. కాబట్టి తల్లిదండ్రులు తమ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి వారికి నాణ్యమైన విద్య అందేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కూరెళ్ళ శ్రీనివాస్, గ్రామ పెద్దలు శంకర్, శివారెడ్డి, రంగయ్య, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ శారద, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
విలేకరులు కావలెను
క్రైమ్ మిర్రర్ తెలుగు దినపత్రికలో
పనిచేయుటకు సిటీ బ్యూరో, జిల్లా బ్యూరోలు,
నియోజకవర్గం, మండలాలవారీగా
అనుభవం కలిగిన రిపోర్టర్లు కావలెను.
ఆసక్తిగలవారు ఈ క్రింది
నెంబరుకు సంప్రదించగలరు.
93934 46188

క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
8 మంగళవారం 13-5-2025

# రొడ్డ అంజయ్య స్ఫూర్తితో భూ ఉద్యమాలను కొనసాగిద్దాం

## సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు యండి జహంగీర్




**చౌటుప్పల్, క్రైమ్ మిర్రర్:** అమరజీవి కామ్రేడ్ రొడ్డ అంజయ్య 3వ వర్ధంతి స్ఫూర్తితో పేదలకు ప్రభుత్వ భూములు దక్కేవరకు భూ ఉద్యమాలను కొనసాగిద్దామని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు యండి జహంగీర్ పిలుపునిచ్చారు. సోమవారం చౌటుప్పల పట్టణంలోని కందాల రంగారెడ్డి స్మారక భవనంలో కామ్రేడ్ రొడ్డ అంజయ్య 3వ వర్ధంతి సందర్భంగా తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనమైన నివాళు లర్పించారు. అనంతరం సంఘం ఆధ్వర్యంలో "భూమి ఉపాధిహామీ - పాలకుల వైఖరి" పై సదస్సు జిల్లా అధ్యక్షులు బొల్లు యాదగిరి అధ్యక్షతన జరగగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జహంగీర్ పాల్గొని మాట్లాడుతూ... నాటి నుండి నేటి వరకు కమ్యూనిస్టు పార్టీల నాయకత్వంలో, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో అనేక భూపోరాటాలు కొనసాగాయని ఆ పోరాటాలలో కామ్రేడ్ రొడ్డ అంజయ్య కూడా కీలక పాత్ర పోషించారని అన్నారు. ఆనాడు భూస్వాముల నుండి భూములు గుంజి పేదలకు భూ పంపిణీ ఎర్రజెండా నాయకత్వంలో చేశామని గుర్తు చేశారు. నేటి పాలకులు మళ్లీ భూములను పరిశ్రమల పేరుతో, వెంచర్ల పేరుతో, వ్యవసాయ క్షేత్రాల పేరుతో, తోటల పేరుతో వందలాది ఎకరాల భూములను పోగు చేసుకుంటున్నారని విమర్శించారు. పంటలు పండించి ప్రజల జీవనోపాధికి ఉపయోగపడవలసిన భూములను వందల ఎకరాలు పడవ పెడుతున్నారని అన్నారు. ఎప్పటికైనా ఆ భూములను సాగులోకి తేపోతే ఎర్రజెండాలు పాతి పేదలకు పంచుతామని హెచ్చరించారు. ఆనాడు మార్క్స్ పేదలందరికీ భూములు పంపిణీ జరగాలని చెప్పాడని వారి స్ఫూర్తితో జిల్లాలో కొనసాగుతున్న భూ పంపిణీషేధము ఎత్తివేసే విధంగా, ప్రభుత్వ భూములను సేద్యం చేసుకుంటున్నా పేదలకు నూతన పాస్ బుక్కులు వచ్చే విధంగా వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో పోరాటాలు కొనసాగించాలని జహంగీర్ పిలుపునిచ్చారు. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొండమడుగు నర్సింహ మాట్లాడుతూ కామ్రేడ్ రొడ్డ అంజన్న చిన్ననాటి నుండి ఎర్రజెండా రాజకీయాలకు ఆకర్షితులై కూలీ, భూమి, ఉపాధి కోసం అనేక ఉద్యమాలు చేపట్టారని అన్నారు. అనేక పోరాటాల ఫలితంగా వచ్చిన జాతీయ గ్రామీణ ఉపాధి చట్టాన్ని ఎత్తివేయాలనె కుట్ర కేంద్రంలోని బిజెపి మోడీ ప్రభుత్వం చేస్తుందని విమర్శించారు. కొత్త కొత్త జీవోలు తెచ్చి 100 రోజుల పనిని 50 రోజులకు తగ్గించాలని చూస్తుందని విమర్శించారు. ఇప్పటికైనా మోడీ ప్రభుత్వం సంవత్సరానికి 200 రోజుల పని దినాలు కల్పించి, రోజు కూలీ 600 ఇచ్చి, పని ప్రదేశాల్లో మౌలిక వసతులు కల్పించి, ప్రమాద బీమా సౌకర్యం కూడా కల్పించాలని డిమాండ్ చేశారు. పట్టణ ప్రాంతాలలో కూడా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులను ప్రారంభించి పేదలను ఆదుకోవాలని కోరారు. దరఖాస్తు చేసుకుంటున్న ప్రతి వ్యక్తికి జాబ్ కార్డు ఇవ్వాలని నర్సింహ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా కార్యదర్శి బట్టుపల్లి అనురాధ, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బూరుగు కృష్ణారెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు గంగాదేవి సైదులు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎండి. పాషా, కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు రాగీరి కిష్టయ్య, ప్రజానాట్యమండలి జిల్లా సహాయ కార్యదర్శి గోశిక కరుణాకర్ పాల్గొని మాట్లాడగా.. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యురాలు రాచకొండ రాములమ్మ, జిల్లా సహాయ కార్యదర్శి సిరిపంగి స్వామి, మండల ప్రధాన కార్యదర్శి బొజ్జ బాలయ్య, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి వీర్లపల్లి ముత్యాలు, సంఘం జిల్లా ఆఫీస్ బేరర్స్ గుంటోజి శ్రీనివాస్ చారి, పల్లెర్ల అంజయ్య, కుకుట్ల చొక్కా కుమారి, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కోట రామచంద్రారెడ్డి, నాయకులు చీరిక సంజీవరెడ్డి, తడక మోహన్, చింతల సుదర్శన్, బోయ యాదయ్య, కొండే శ్రీశైలం, కందాల రవిందర్ రెడ్డి, అంతటి అశోక్, పొట్ట శ్రీను, జక్కిడి రమణారెడ్డి, తిగుల్ల శ్రీనివాస్, మీసాల శ్రీను, ఆదిముల నందీశ్వర్, మానే సాలయ్య, ఎర్ర శ్రీకాంత్, కాసం వెంకటేష్, రొడ్డ బగత్, రొడ్డ రాములమ్మ, కొంతం శ్రీనివాస్ రెడ్డి, యాట బాలరాజు, యాట ముత్యాలు, ఈ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# లారీ ఢీకొని వృద్ధుడి మృతి



మిర్యాలగూడ, క్రైమ్ మిర్రర్ మే 12: మిర్యాలగూడ మండలం తుంగపాడు వద్ద నాగార్జునసాగర్ రోడ్డుపై సోమవారం ఉదయం ఒక విషాద సంఘటన చోటు చేసుకుంది. అక్కడ లారీ ఢీకొన్న వృద్ధుడు నాగెల్లి రాములు (80) మరణించారు. త్రిపురారం మండలం కంపాలపల్లి గ్రామానికి చెందిన నాగెల్లి రాములు, చెన్నైపాలెం గ్రామంలోని తన మనవరాలు ఇంటికి వెళ్ళేందుకు తుంగపాడు గ్రామంలో ఆటో దిగిన తరువాత రోడ్డును దాటుతుండగా, హాలియా వైపు నుంచి మిర్యాలగూడ వైపుకు వస్తున్న ఎపి 07 టిహెచ్ 5769 నంబరుతో లారీ అతివేగంగా నడుపుతున్న డ్రైవర్, జాగ్రత్తగా నడిపించకపోవడంతో రాములను ఢీకొన్నాడు. ఈ ప్రమాదంలో రాములు తలకు, కాళ్లకు, చేతులకు తీవ్ర గాయాలపాలయ్యారు. వెంటనే స్థానికులు 108 అంబులెన్స్ ద్వారా మిర్యాలగూడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కానీ చికిత్స పొందుతున్నా, ఉదయం 11:45 నిమిషాలకు ఆయన ప్రాణాలు కోల్పోయారు. ప్రమాదం గురించి మృతుని కుమారుడు నాగెల్లి శ్రీను పోలీసులకు ఫిర్యాదు చేశారు. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో పోస్టుమార్టం నిర్వహించి మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్టు రూరల్ పోలీసులు తెలిపారు.

# ఏసిబి కి పట్టుబడిన సూర్యాపేట డిఎస్పి, సిఐ



సూర్యాపేట మే 12 క్రైమ్ మిర్రర్ ?: "ఏసీబీ దాడులు సూర్యాపేట జిల్లాలో కలకలం రేపుతున్నాయి. జిల్లా కేంద్రంలో కొద్దిరోజుల క్రితం తెలంగాణ రాష్ట్ర మెడికల్ కౌన్సిల్ బృందం ప్రైవేటు ఆసుపత్రులపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించి.. జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కోటాచలం కు ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే.. ఆ తర్వాత జిల్లాలో అర్హత గల డాక్టర్లు లేని పలు ప్రైవేటు ఆసుపత్రులు స్వతహాగా మూసి వేయగా, ఓ స్కాన్ సెంటర్ నిర్వాహకుడు అర్హత లేకుండానే స్కాన్ చేస్తూ గత కొన్ని సంవత్సరాలుగా ప్రజలను మోసం చేస్తూ కోట్ల రూపాయలు సంపాదించాడని ఆరోపణలు పెద్ద ఎ ్తున వెలువడ్డాయి. ఈ తరుణంలోనే ఐఎంఏ డాక్టర్స్ డీఎస్పీ పార్థసారథికి, టౌన్ సీఐ రాఘవులకి శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని ఈ మధ్యకాలంలో ఫిర్యాదు చేశారు. ఈ విషయం పై విచారణ చేపట్టిన సూర్యాపేట టౌన్ సీఐ వీర రాఘవులు కేసు విషయంపై డీఎస్పీ దగ్గర సెటిల్మెంట్లు చేసుకోండి అంటూ పంపించాడని ఏసీబీ డీఎస్పీ జగదీష్ చందర్ తెలిపారు. సోమవారం సూర్యాపేట డీఎస్పీ కార్యాలయంలో రెండున్నర గంటల పాటు విచారణ చేసిన ఏసీబీ అధికారులు సూర్యాపేట టౌన్, సూర్యాపేట సబ్ డివిజన్ పోలీస్ అధికారి ఫిర్యాదుదారుడు నుండి 25 లక్షల రూపాయలు డిమాండ్ చేసి 16 లక్షలకు డీల్ కుదుర్చుకున్నట్లు వెల్లడించారు. ఫిర్యాదు దారుడు ఇచ్చిన పిటిషన్ మేరకు విచారణ చేసి సూర్యాపేట పట్టణ సీఐ రాఘవులు, డీఎస్పీ పార్థసారథి పై కేసు నమోదు చేసి కస్టడీలో పెట్టామని నల్గొండ ఏసీబీ డీఎస్పీ జగదీష్ చందర్ తెలిపారు. ఈ తనిఖీల ల్లో నల్గొండ ఏసీబీ ఏఎస్పీ కమలాకర్ రెడ్డి, నల్గొండ ఏసీబీ డీఎస్పీ జగదీష్ చందర్, నల్గొండ రేంజ్ ఏసీబీ టీమ్ తదితరులు పాల్గొన్నారు."

# సిఎం రేవంత్‌పై ఈటెల అనుచిత వ్యాఖ్యలు

(మొదటి పేజీ తరువాయి)

టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం రేవంత్‌రెడ్డిపై ఈటల రాజేందర్ వాడిన బాష చాలా దారుణంగా ఉందని మండిపడ్డారు. సోమవారం గాంధీభవన్‌లో మీడియాతో మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడారు. ఈటల రాజేందర్‌కు పదవి రాకుండా కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అడ్డుపడుతుంటే ఆ ఫ్రస్టేషన్‌ను సీఎం రేవంత్‌రెడ్డిపై ఈటల రాజేందర్ చూపిస్తున్నారని మహేష్ కుమార్ గౌడ్ విమర్శలు చేశారు. దేవాలయాల భూములను కబ్జా చేశారని ఈటలపై కేసు నమోదు అయిందని మహేష్ కుమార్ గౌడ్ చెప్పారు. సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నందుకు తమ ప్రభుత్వం పడిపోతుందో ఈటల చెప్పాలని ప్రశ్నించారు. బీఆర్ఎస్‌లో తరిమేస్తే బీజేపీలోకి ఈటల రాజేందర్ పోయారని అన్నారు. మళ్లీ బీఆర్ఎస్‌లోకి వెళ్లే ఆలోచనలో ఈటల రాజేందర్ ఉన్నారని ఆరోపించారు. ఒక్క విజిల్ వేస్తే ఈటల సంగతి ఏంటో తమ కార్యకర్తలు చూసుకుంటారని హెచ్చరించారు. రాష్ట్రాన్ని దోచుకున్న దొంగల్లో ఈటల ఒకరని ఆరోపించారు. ఈటల రాజేందర్, మాజీ మంత్రి కేటీ-ఆర్ వాఖ్యలు ఒకేలా ఉన్నాయని మహేష్ కుమార్ గౌడ్ విమర్శలు చేశారు. విమర్శలు చేసేమందుకు జాగ్రత్తగా మాట్లాడాలని అన్నారు. బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ రెడ్డి సీఎం రేవంత్ రెడ్డిని విమర్శించడంపై మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. ఆయన ఏ కులం అనేది క్లారిటీ- ఇవ్వాలని డిమాండ్ చేశారు. ముదిరాజా లేక రెడ్డి నా అనేది.. బీజేపీలో పదవులు రాలేదని మాపై అక్కసు ఎందుకని ప్రశ్నించారు. ఈటల అంటే నాకు కొంచెం గౌరవం ఉండేది.. కేసీఆర్, ఈటల వల్లనే కదా రాష్ట్రం అప్పుల పాలైంది అని ఆరోపించారు. నువ్వు భూములు కబ్జా చేయలేదా? కేసులు లేవా? అని అడిగారు. నీ హయంలోనే కదా భూములు కబ్జా అయ్యింది.. బీజేపీలో ఈటల ఇమడలేక పోతున్నారు.. కేసీఆర్ వైపు ఈటల చూస్తున్నట్టు ఉంది ఆయన మాటలు చూస్తుంటే.. సీనియర్ నాయకుడివి... సీఎం మీద అట్లా మాట్లాడొచ్చా?.. మీ భాష అక్షేపణీయం.. ఇన్నేళ్ల రాజకీయ జీవితంలో ఏం నేర్చుకున్నారు.

# బాలాపూర్ లో ఉన్న రోహింగ్యాలపై స్థానిక ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి స్పందించక పోవడంపై ఆంతర్యమేమిటి....?

### రోహింగ్యాలపై ఫిర్యాదులు చేసిన అధికారులు మాత్రం స్పందించడం లేదు...?

### పరాయి దేశస్తులపై ఓట్ల రాజకీయం చేస్తున్న ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

### పార్టీలను పక్కన పెట్టి దేశం కోసం కలిసి పోరాటం చేద్దాం ౹ రామకృష్ణ రెడ్డి

### ర్రోహిగ్యాలపై చర్యలు తీసుకోకపోతే పోరాటాన్ని ఉధృతం చేస్తాం ౹ రామకృష్ణ రెడ్డి



**మహేశ్వరం ప్రతినిధి (క్రైమ్ మిర్రర్) :** బాలాపూర్ మండలంలో దేశద్రోహుల కుట్ర పెట్టేందుకు సబితా ఇంద్రారెడ్డి ప్రోత్సాహమా...అంటూ బీజేపీ బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు రాళ్లగూడెం రామకృష్ణారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహేశ్వరం నియోజకవర్గంలోని బాలాపూర్ మండలంలో విదేశీ శరణార్థుల పేరుతో రోహింగ్యా అక్రమ వలసదారులు గుంపులుగా వచ్చి స్థిరపడుతున్నారు. ఇది దేశ భద్రతకు సూటి ప్రమాదం. సబితా ఇంద్రారెడ్డి మౌనంతోనే ఈ కుట్రలకు అండగా నిలుస్తుందా....అన్న అనుమానం ప్రజలలో పెరుగుతోందన్నారు. భారతీయ జనతా పార్టీ తరఫున రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి అందెల శ్రీరాములు ఈ ముప్పును చాలా కాలంగా గుర్తించి, అధికారులను అప్రమత్తం చేస్తున్నారు. ధర్నాలు, ఫిర్యాదులు, ప్రజలతో కలసి ఉద్యమాలు నిర్వహిస్తున్నారు. కానీ..స్థానిక ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఇప్పటికీ ఈ అంశంపై నోరు విప్పలేదు. దేశ భద్రతపై ఒక్క మాట కూడా మాట్లాడలేదు. కానీ కేంద్రం గ్యాస్ ధర రూ.50 పెంచిందని పెద్ద పెద్ద డీజేలు పెట్టుకొని, ఫ్లెక్సీలు వేసి, పేరుకు పెద్ద కట్టెలమోపు నెత్తిన పెట్టుకొని పాదయాత్ర చేయడం జరిగిందని ఎద్దేవ చేశారు. ఇది ప్రజలను మోసం చేసే రాజకీయ కుట్ర కాద.. మరి ఏమిటి? దేశానికి ప్రమాదం వాటిల్లుతోందంటే మీ మౌనం ఏం సూచిస్తుందని ప్రశ్నించారు.

**భారతీయ జనతా పార్టీ తరఫున మేము స్పష్టం చేస్తున్నాం**

%సబితా ఇంద్రారెడ్డి తక్షణమే స్పందించి, బాలాపూర్ మండలంలో ఉన్న పరాయి దేశస్తులపై చర్యలు తీసుకోకపోతే, బీజేపీ పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడుతుందన్నరు. మీరు బాలాపూర్‌లో అడుగుపెట్టలేని పరిస్థితి తెస్తామని గట్టిగా హెచ్చరిస్తున్నాం అన్నారు. బీజేపీ బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు రాళ్లగూడెం రామకృష్ణారెడ్డి ఈ విషయంపై తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తు దేశ భద్రతపై రాజీ పడలేమన్నారు .బాలాపూర్‌ను దేశవ్యతిరేక శక్తుల గుట్టగా మారనివ్వం..! అంటూ బహిరంగంగా హెచ్చరించారు.

# హైడ్రా దూకుడుతో పేదలు ఆగం

### చెప్పినా వినని వారిని సైకో అంటారు

### ఈటెల్ రాజేందర్ హాట్ కామెంట్స్



**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిపై బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ తీవ్రంగా మండిపడ్డారు. హైడ్రాతో ముఖ్యమంత్రి దారుణంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. 1965లో అల్వాల్ లో 50 ఏళ్ల క్రితం ఏర్పడ్డ ఓ కాలనీ ఉంది.. ఈ కాలనీకి ఇంటింటికీ నోటీసులు ఇవ్వడమే కాకుండా.. చివరికి గుడులకు కూడా నోటీసులు ఇచ్చారని పేర్కొన్నారు. ఒక తరం త్యాగం చేస్తే.. రెండో తరం ఇల్లు కట్టుకుంది.. మూడో తరం చదువుకుంటోంది అని గుర్తు చేశారు. బాలాజీ నగర్, అరుందతి నగర్ లో ఇలా ఉంది పరిస్థితి.. ఇక, ప్రజల జీవనంలో మంచి మార్పు వస్తదని ముఖ్యమంత్రిని చేస్తే.. నేను ఎవరు చెప్పినా వినను.. నాకు నేను నిర్ణయం తీసుకుంటానంటున్నాడు.. హైడ్రా పేరుతో పక్కా ఇల్లు కూలగొట్టుడే.. అడ్డమొచ్చిన వాళ్లను బుల్డోజర్లతో తొక్కవలసిందే అన్నట్లుగా రేవంత్ రెడ్డి స్టేట్ మెంట్ ఇస్తున్నాడని ఎంపీ ఈటల అన్నారు. ఇంటెలిజన్స్ వ్యవస్థ అయినా ఇక్కడి ప్రజల పరిస్థితి చెప్తుంటరు కదా.. అయినా సీఎం రేవంత్ ఎందుకు వినడం లేదని బీజేపీ ఎంపీ ఈటల ప్రశ్నించారు. ఎవరు చెప్పినా వినని వారిని నాయకుడు అనరు.. సైకో అంటారని విమర్శించారు. ఇక, ప్రజలు కంటి మీద కునుకు లేకుండా బాధపడుతూ.. ఆత్మహత్య చేసుకుంటుంటే.. నవ్వే వాళ్లను సైకో అంటారు.. కోర్టుల్లో అడ్వకేట్లు- వాదిస్తరు.. అంతిమ న్యాయనిర్ణేత జడ్జిది ఉంటది.. ప్రజాస్వామ్యంలో ఏ పార్టీ కర్తవ్యం ఆ పార్టీకి ఉంటది.. ఆయా పార్టీల ఎజెండా ఆయా పార్టీలకు ఉంటది.. కానీ, అంతిమంగా న్యాయ నిర్ణేతలు ప్రజలే ఉంటారు అని ఎంపీ ఈటల రాజేందర్ సూచించారు.

## వైసిపి శ్రేణులపై దాడులు తప్ప సాధించిందేమిటి?

### మాజీమంత్రి విడదల రజనీపై పోలీసుల తీరు దారుణం

### మండిపడ్డ మాజీ వైకాపా ఎమ్మెల్యే జక్కంపూడి రాజా

**కాకినాడ, (క్రైమ్ మిర్రర్):** వైసీపీ శ్రేణులపై దాడులు మినహా కూటమి ప్రభుత్వం చేసిందేమీ లేదని రాజానగరం మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా ఆరోపించారు. మాజీ మంత్రి విడదల రజనీపై పోలీసులు వ్యవహరించిన తీరుపై మండిపడ్డ ఆయన.. సీఐ సుబ్బారాయుడిని వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. అక్రమంగా వైసీపీ నేతలపై పెట్టిన కేసులు ఉపసంహరించండని, వైసీపీ నేతలను అణగద్రొక్కలనే దోరణి మానుకోవాలని సూచించారు. రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ పరిస్థితి దారుణంగా మారిందన్నారు. ముందస్తు నోటీసులు ఇవ్వకుండా అక్రమ అరెస్టులు చేస్తున్నారని జక్కంపూడి రాజా ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ శ్రేణులపై దాడులు మినహా కూటమి ప్రభుత్వం చేసిందేమీ లేదు. విడుదల రజనీపై పోలీసులు వ్యవహారించిన తీరు దారుణం. సీఐ సుబ్బారాయుడిని వెంటనే సస్పెండ్ చేయాలి. అక్రమంగా వైసీపీ నేతలపై పెట్టిన కేసులు ఉపసంహరించండి. వైసీపీ నేతలను అణగద్రొక్కలనే దోరణి మానుకోవాలి. ఎన్నికల్లో హామీ ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలు అమలుపై దృష్టి పెట్టండి. తల్లికి వందనం, ఉచిత బస్సు అంటూ పథకాలకు చరమగీతం పలికారు' అని మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా తూర్పుగోదావరి జిల్లాలో మాట్లాడుతూ మండిపడ్డారు. రాష్ట్రంలో లాండ్ ఆర్డర్ పరిస్థితి దారుణంగా మారింది. రాష్ట్రంలో వైసీపీ శ్రేణులను అణిచివేయాలని చూస్తున్నారు. రాష్ట్రంలో కొనసాగుతున్న రాజ్యాంగాన్ని చూస్తే బాబాసాహెబ్ అంబేద్కర్ మనస్సు కూడా ఆవేదన చెందుతుంది. ముందస్తు నోటీసులు ఇవ్వకుండా అక్రమ అరెస్టులు చేస్తున్నారు. అరెస్టుల విషయంలో పోలీసులు తమనుతాము ప్రశ్నించుకోవాలి. మాజీమంత్రి విడదల రజనీ విషయంలో పోలీసులు దురుసుగా ప్రవర్తించారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ఈ ప్రభుత్వం అమలు చేయడం లేదు.

# నర్సుల సేవలు అనన్య సామాన్యం

### రోగుల పాలిట వారు మాతృమూర్తులు

### పలువురు నర్సులను సత్కరించిన పవన్ కళ్యాణ్



**గుంటూరు, (క్రైమ్ మిర్రర్):** వైద్యరంగంలో నర్సులు అందిస్తున్న సేవలు అనన్య సామాన్యమని డిప్యూటి సిఎం పవన్ కల్యాణ్ కొనియాడారు. ఫ్లోరెన్స్ నైటింగేల్ స్ఫూర్తితో.. రోగులకు స్వస్థత కలిగేలా వృత్తికి గౌరవాన్ని తీసుకువస్తున్నారని పేర్కొన్నారు. నిస్వార్థంగా వారు అందించే సేవలు వెలకట్టలేనివన్నారు. నర్సుల చేతి స్పర్శ కూడా రోగిలో మానసిక స్థయిర్యంతో పాటు సాంత్వన కలిగిస్తుందని తెలిపారు. అంతర్జాతీయ నర్సుల దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళగిరిలోని క్యాంపు కార్యాలయంలో పిఠాపురం నియోజక వర్గం పరిధిలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో పని చేస్తున్న స్టాఫ్ నర్సులతో ఆయన సమావేశం అయ్యారు. ఉత్తమ సేవలు అందించిన ఎనిమిది మందిని సత్కరించారు. వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. నిస్వార్థంగా నర్సులు అందించే సేవలు వెలకట్టలేనివని ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. విధి నిర్వహణలో ఎంతోమంది రోగుల ప్రాణాలు కాపాడుతున్న నర్సుల సేవలను ఎవరూ మరిచిపోరని ఆయన ప్రశంసించారు. విధి నిర్వహణలో ఎంతో మంది రోగుల ప్రాణాలు కాపాడుతున్న నర్సుల సేవలను ఎవరూ మరచిపోరు. మీరు పడే శ్రమ, కష్టం నాకు తెలుసు. కొవిడ్ సమయంలో ప్రాణాలను సైతం లెక్క చేయకుండా విధులు నిర్వర్తించిన విధానం మరువలేం. ఇటీవల సింగపూర్‌లో నా కుమారుడు మార్క్ శంకర్ ప్రమాదానికి గురై ఆసుపత్రిలో ఉన్న సమయంలో అక్కడ నర్సులు చేసిన సేవలు చూసినప్పుడు మరోసారి మీ కష్టం గుర్తుకువచ్చింది. మిమ్మల్ని కలిసి మీరు అందించే సేవలు మరచిపోలేనివి అని చెప్పి కృతజ్ఞతలు చెప్పాలనుకున్నాను. అంతర్జాతీయ నర్సుల దినోత్సవాన్ని పురస్కరించుకుని కలిసే అవకాశం రావడం ఆనందాన్నిచ్చింది. నా దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను వైద్యఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ దృష్టికి తీసుకువెళ్తానని తెలిపారు.



ఇదిలావుంటే అంతర్జాతీయ నర్సుల దినోత్సవం సందర్భంగా ఏపీ వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ సోషల్ మీడియా ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. నర్సుల వృత్తికి గౌరవాన్ని, ఖ్యాతిని తెచ్చిన ఫ్లోరెన్స్ నైటింగేల్ జయంతిని పురస్కరించుకొని అంతర్జాతీయ నర్సుల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజల ఆరోగ్య సంరక్షణలో నర్సుల కృషి, సేవ అమోఘమని కొనియాడారు. పేషంట్లను సొంత మనిషిలా చూసుకుంటూ.. అవసరమైన చికిత్సలో ఆసరాగా నిలుస్తున్న నర్సులు.. చిరునవ్వుతో, మానవత్వంతో సేవలందించే ప్రతి నర్సుకీ హృదయపూర్వక వందనాలు అని మంత్రి సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు.




# రాష్ట్రంలో విద్యుత్ చార్జీలు పెంచం

**జగన్ హయాంలో విద్యుత్ శాఖ దుర్వినియోగం**

**విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్**

**అమరావతి, (క్రైమ్ మిర్రర్):** రాష్ట్రంలో విద్యుత్ చార్జీలు పెంచలేదని, పెంచబోమని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ చెప్పారు. కొందరు యాక్సిస్ గ్రూప్ ఫీల్డ్ ఎనర్జీ మీద దుష్ప్రచారం చేశారని, పదే పదే ప్రభుత్వం మీద బురద చల్లే పనులు చేస్తున్నారని మండిపడ్డారు. మాజీ సీఎం వైఎస్ జగన్ తప్పులు శుభ్రం చేయటానికే తమకు -టైం సరిపోతుందని, విద్యుత్ శాఖను ఆయన దుర్వినియోగం చేశారన్నారు. ప్రజలకు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేసేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. రాయలసీమ, ప్రకాశం జిల్లా ప్రాంతాల్లో రెనెబుల్ ఎనర్జీకి పెద్దపీట వేశాం అని మంత్రి గొట్టిపాటి రవికుమార్ చెప్పుకొచ్చారు. విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ... 'విద్యుత్ చార్జీలు పెంచలేదు, పెంచబోము. కూటమి ప్రభుత్వం, సీఎం చంద్రబాబు నాయుడు కట్టు-బడి ఉన్నాం. యాక్సిస్ గ్రూప్ ఫీల్డ్ ఎనర్జీ మీద దుష్ప్రచారం చేశారు. పదే పదే ప్రభుత్వం మీద బురద చల్లే పనులు చేస్తున్నారు. వైఎస్ జగన్ తప్పులు శుభ్రం చేయటానికే మాకు టైం సరిపోతుంది. విద్యుత్ శాఖను జగన్ దుర్వినియోగం చేశారు. యాక్సిస్ ఎనర్జీకి 5.12 రూపాయలకు పీపీ చేశారు. మేం ఆ నిర్ణయాన్ని వెనక్కు తీసుకుని 4.60 రూపాయలకు పీక్ అవర్స్ లో కూడా విద్యుత్ సరఫరా చేసేలా ఒప్పందం చేశాం. జగన్ ప్రభుత్వం విద్యుత్ శాఖను తమ ఆదాయ వనరుగా మార్చుకుంది. మేం ప్రజలకు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేసేందుకు కృషి చేస్తున్నాం. రాయలసీమ, ప్రకాశం జిల్లా ప్రాంతాల్లో రెనెబుల్ ఎనర్జీకి పెద్దపీట వేశాం. రెనెబుల్ ఎనర్జీలో దేశంలో రాయలసీమ ప్రాంతం అనుకూలం. తప్పుచేసిన వారికి రెడ్ బుక్ వర్తిస్తుంది. అవసరం లేకుండా ఈ ప్రభుత్వం వారిని ఇబ్బంది పెట్టదు. గతంలో తప్పులు చేసి, అవసరం లేని పనులు చేశారో వారికే రెడ్ బుక్ వర్తిస్తుంది' అని హెచ్చరించారు.

## మా ఫైటర్ జెట్ స్వల్పంగా దెబ్బతింది

### భారత్ కూల్చివేతపై పాక్ స్పందన

**ఇస్లామాబాద్, (క్రైమ్ మిర్రర్):** ఆపరేషన్ సిందూర్‌లో పాకిస్థాన్‌కు భారీ నష్టం కలిగించామని, ఆ దేశ అత్యాధునిక యుద్ధ విమానాలను నేలకూల్చామని భారత సైన్యం వెల్లడించిన సంగతి తెలిసిందే. దీనిపై తాజాగా పాకిస్థాన్ ఆర్మీ స్పందించింది. తమ ఫైటర్ జెట్ ఒకటి ధ్వంసమైన మాట వాస్తవమేనని అంగీకరించింది. అయితే, అది స్వల్పమేనని పేర్కొనడం గమనార్హం. పాక్ ఆర్మీ అధికార ప్రతినిధి లెఫ్టినెంట్ జనరల్ అహ్మద్ షరీఫ్ చౌధరీ.. తమ దేశ ఎయిర్‌ఫోర్స్, నేవీ అధికారులతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఇందులో ఆయన మాట్లాడుతూ.. భారత్‌తో జరిగిన సైనిక ఘర్షణల్లో మన వాయుసేనకు చెందిన ఓ యుద్ధ విమానం స్వల్పంగా ధ్వంసమైందని వెల్లడించారు. అయితే, ఆ నష్టం ఏ స్థాయిలో ఉందనే విషయంపై పూర్తి వివరాలను ఆయన బయటపెట్టలేదు. ఆపరేషన్ సిందూర్‌లో భారత్ సాధించిన విజయాలను మన సైన్యం ఆదివారం వెల్లడించింది.

## ఆపరేషన్ సిందూర్ విజయం

### నేటినుంచి బిజెపి తిరంగాయాత్ర

### ప్రజల్లోకి సైనిక దళాల సామర్థ్యం




**న్యూఢిల్లీ,(క్రైమ్ మిర్రర్):** పరేషన్ సిందూర్ విజయంతో దేశవ్యాప్తంగా తిరంగా యాత్ర చేపట్టాలని బిజెపి నిర్ణయించింది. 11 రోజులపాటు ఇది కొనసాగనుంది. ఈ నెల 13 నుంచి అంటే మంగళవారం నుంచే దీనిని చేపట్టబోతున్నారు. పాకిస్థాన్ ఉగ్రమూకల పీచమణిచేందుకు భారత సైన్యం చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్' విజయవంతం కావడంతో బిజెపి ఈ కీలక నిర్ణయం తీసుకుంది. దేశ వ్యాప్తంగా తిరంగా యాత్ర పేరిట 11 రోజుల పాటు గ్రామగ్రామాన యాత్ర చేపట్టనుంది. మే 13న ప్రారంభం కానున్న ఈ తిరంగా యాత్ర ఈ నెల 23వరకు కొనసాగనుంది. ప్రధాని మోదీ నాయకత్వ పటిమ, సాయుధ దళాల పరాక్రమాన్ని ప్రజలకు వివరించేలా ఈ యాత్రా ప్రచారం కొనసాగనుంది. తిరంగా యాత్ర నిర్వహణపై చర్చించేందుకు కేంద్రమంత్రులు అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్, భాజపా జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డాతో పాటు పలువురు పార్టీ అగ్రనేతలు ఆదివారం సమావేశమయ్యారు. తాజాగా సోమవారం కూడా తరుణ్ చుగ్, వినోద్ తావ్డే, దుశ్యంత్ గౌతమ్‌లతో సమావేశమైన నడ్డా తుది కసరత్తు పూర్తి చేశారు. పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని ఉగ్రవాదుల స్థావరాలపై భారత సైన్యం విజయవంతంగా చేపట్టిన ఆపరేషన్ సిందూర్ విజయవంతం నేపథ్యంలో చేపట్టబోయే ఈ ప్రచారంలో సమాజంలోని పలువురు ప్రముఖులతో పాటు ప్రజలను సమీకరించనున్నట్లు భాజపా నేతలు తెలిపారు. ఈ యాత్రలో పలువురు కేంద్రమంత్రులు, భాజపా నేతలు, కార్యకర్తలు పాల్గొననున్నారు. అయితే ప్రధానంగా సైనిక బలగాల సామర్థ్యాన్ని ప్రజలకు వివరించడంతో పాటు, పాక్ దుర్నీతిని ఎండగట్టేలా యాత్ర సాగనుంది.

## నకిలీ మద్యంతో రాష్ట్రంలో పెరిగిన జబ్బులు




ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత వైకాపా ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. 2014-19 మధ్య కాలంలో 49 వేల కిడ్నీ కేసులు నమోదైతే... 2019-2024 మధ్య 91 వేలకు పెరిగాయన్నారు. కాలేయ సమస్యలకు సంబంధించిన కేసులు సైతం భారీగా పెరిగినట్లు సత్యకుమార్ తెలిపారు. న్యూరో సంబంధిత కేసులు 380 నుంచి 7,800కి పెరిగినట్లు- చెప్పారు. గత ప్రభుత్వ నేతలు నాణ్యతలేని మద్యం తయారు చేయించి లక్షల మంది ప్రాణాలతో చెలగాటమాడారని విమర్శించారు. ఇది క్షమించరాని నేరమని, బాధ్యులను కఠినంగా శిక్షించాల్సిన అవసరముందన్నారు. వైసీపీ హయాంలో లిక్కర్‌లో పెద్ద ఎత్తున అవినీతి జరిగిందని మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆరోపించారు. ప్రభుత్వాధినేతగా ఉన్న వ్యక్తి.. గత హయాంలో సొంతంగా డిస్టిలరీలు పెట్టడం బాధాకరమని చెప్పారు. కల్తీ మద్యంతో కిడ్నీ, కాలేయ సంబంధిత వ్యాధులు పెరిగిపోయాయని అన్నారు. లిక్కర్ స్కాం అనేది క్షమించరాని నేరమని చెప్పారు. ఏపీలో మెడికల్ కాలేజీల సంఖ్య పెరుగుతోందని తెలిపారు. రాబోయే ఐదు సంవత్సరాల్లో ఇంకా కాలేజీలు, సీట్లు- పెరుగుతాయని చెప్పారు. విద్యార్థుల సమస్యలను ఎన్ఎంసీ దృష్టికి తీసుకెళ్తామని మంత్రి సత్యకుమార్ యాదవ్ అన్నారు. ఫ్లోరెన్స్ నైటింగేల్ జయంతి సందర్భంగా అంతర్జాతీయ నర్సుల దినోత్సవం జరుపుకుంటున్నామని మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. మొట్టమొదటిసారిగా నర్సులకు ఐదు విభాగాల్లో అవార్డులు ఇచ్చామని చెప్పారు. ప్రతీఏడాది 34 వేల మంది నర్సులు చదువుకుని బయటకు వస్తున్నారని తెలిపారు. ఏపీ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్‌తో ఎంఓయూ చేసుకుని 8 విదేశీ భాషలను నేర్పిస్తామని అన్నారు. పుట్టగొడుగుల్లా పుట్టు-కువస్తున్న 135 నర్సింగ్ కాలేజీలను గుర్తించామని తెలిపారు.

## పాక్, టిబెట్‌లలో భూకంపం

### పదికిలోమీటర్ లోతులో ప్రకంపనలు

### ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని వెల్లడి

**న్యూఢిల్లీ, (క్రైమ్ మిర్రర్):** పాకిస్థాన్, టిబెట్లలో భారీ భూకంపం సంభవించింది. పాక్‌లో రెక్టర్ స్కేలుపై భూకంప తీవ్రత 4.6 గా నమోదైంది. టిబెట్‌లోనూ భూకంపం సంభవించింది. రిక్టర్ స్కేలు పై భూకంప తీవ్రత 5.7గా నమోదు అయింది. నేషనల్ సెంటర్ ఫర్ సిస్మోలజీఈ విషయాన్ని వెల్లడించింది. పాక్‌లో భూకంప కేంద్రం 10 కిలోమీటర్ల లోతులో ఉన్నట్లు గుర్తించారు. దీని ప్రభావంతో మరోసారి భూప్రకంపనలు వచ్చే అవకాశం ఉందని ఎన్‌సీఎస్ వెల్లడించింది. పాకిస్థాన్‌లో భూకంపం సంభవించిన విషయాన్ని ఎన్‌సీఎస్ ఎక్స్‌లో పోస్ట్ చేసింది. 'సోమవారం మధ్యాహ్నం 1.26 గంటలకు పాకిస్తాన్‌లోని పలు ప్రాంతాల్లో భూమి కంపించింది. భూకంప కేంద్రం 10 కిలోమీటర్ల లోతులో గుర్తించడం జరిగిందని పేర్కొంది.ప్రపంచంలోనే తరచుగా భూకంపాలు సంభవించే దేశాలలో పాకిస్థాన్ కూడా ఒకటి. ఈ దేశంలోని చాలా ప్రాంతాల్లో భూకంపాలు సంభవిస్తుంటాయి. చాలా శక్తివంతమైన భూకంపాలు సంభవించే అవకాశం ఉంటుంది. పాకిస్థాన్ బౌగోళికంగా యురేషియా, భారతీయ టెక్టోనిక్ ప్లేట్స్ మధ్య విస్తరించి ఉంది. యురేషియన్ ప్లేట్ దక్షిణ అంచున బలూచిస్తాన్, గిరిజన ప్రాంతాలు, ఖైబర్ ఫంఖ్తున్వా, గిల్గిట్-బాల్టిస్థాన్ ప్రావిన్స్‌లు ఉన్నాయి. ఇక దక్షిణాసియాలని భారత్ ప్లేట్ వాయువ్య అంచున సింధ్, పంజాబ్, పాక్ ఆక్రమిత జమ్మూ కశ్మీర్ ప్రావిన్స్‌లు ఉన్నాయి. ఈ రెండు టెక్టోనిక్ ప్లేట్స్ ఢీకొనడం వల్ల తరచూ తీవ్రమైన భూకంపాలు సంభవిస్తున్నాయని ఎన్‌సీఎస్ అధికారులు వివరించారు. ఇకపోతే టిబెట్‌లోనూ భూకంపం సంభవించింది. రిక్టర్ స్కేలు పై భూకంప తీవ్రత 5.7గా నమోదు అయింది. సోమవారం తెల్లవారుజాము 2.41 గంటలకు ఈ భూకంపం సంభవించింది. ఇప్పటి వరకు ఎలాంటి ప్రాణ నష్టం లేదని అక్కడి అధికారులు వెల్లడించారు. అర్ధరాత్రి 2.41 గంటల సమయంలో భూకంపం వచ్చినట్లు జాతీయ భూకంప పరిశోధనా కేంద్రం వెల్లడించింది. దేశవ్యాప్తంగా ప్రకంపనలు వచ్చినట్లు పేర్కొంది.

క్రైమ్ మిర్రర్

స్పోర్ట్స్

10 మంగళవారం 13-5-2025

# వీరుడి వీడ్కోలు

భారత టెస్ట్ క్రికెట్ చరిత్రలో ఒక అధ్యాయం ముగిసింది! ఆటగాళ్ల సత్తాకు సవాల్ విసురుతూ వారిని నిత్యం పరీక్షించే టెస్టులలో బ్యాటర్‌గానే గాక కెప్టెన్‌గానూ తనకు తానే సాటి అని నిరూపించుకున్న టీమ్ఇండియా మాజీ సారథి విరాట్ కోహ్లీ ఈ ఫార్మాట్‌కు వీడ్కోలు పలికాడు. దశాబ్దంన్నర కాలంగా భారత క్రికెట్ బ్యాటింగ్‌కు చిరునామాగా మారి ఆధునిక క్రికెట్‌లో 'లెజెండ్'గా వెలుగొందుతున్న కోహ్లీ.. 'ఇక సెలవు' అని ప్రకటించాడు. భారత క్రికెట్‌ను ఎవరెస్టు శిఖరమంత ఎత్తున నిలిపిన ఈ పరుగుల యంత్రం విన్యాసాలు.. ఇక వన్డేలు, ఐపీఎల్‌ల్లో మాత్రమే కొనసాగనున్నాయి. ఢిల్లీ: క్రికెట్‌లో అత్యుత్తమ ఫార్మాట్ అయిన టెస్టుల్లో తన నాయకత్వ ప్రతిభతో భారత క్రికెట్ జట్టును అత్యున్నత శిఖరాలకు చేర్చిన వీరుడు, టీమ్ఇండియా మాజీ సారథి విరాట్ కోహ్లీ ఈ ఫార్మాట్‌కు వీడ్కోలు పలికాడు. పదిహేనేండ్లుగా భారత క్రికెట్ ముఖచిత్రంగా ఉన్న కోహ్లీ.. తనకెంతో ఇష్టమైన ఐదురోజుల ఫార్మాట్‌కు రిటైర్మెంట్ ప్రకటించాడు.మరికొద్దిరోజుల్లో ఇంగ్లండ్ వేదికగా ఆ జట్టుతో జరుగబోయే కీలకమైన ఐదు టెస్టుల సిరీస్‌కు ముందే వీడ్కోలు నిర్ణయాన్ని ప్రకటించి అందరినీ విస్మయానికి గురిచేశాడు. కొద్దిరోజుల క్రితమే టెస్టుల నుంచి తప్పుకొంటానని బీసీసీఐకి సమాచారమిచ్చిన విరాట్.. మంగళవారం తన సోషల్ మీడియా హ్యాండిల్స్‌లో రిటైర్మెంట్ ప్రకటన చేశాడు. ఇటీవలే రెడ్‌బాల్ క్రికెట్‌కు మాజీ సారథి రోహిత్ శర్మ వీడ్కోలు పలకగా తాజాగా కోహ్లీ కూడా అతడినే అనుసరించడంతో ఇంగ్లండ్ సిరీస్‌లో భారత జట్టు ఈ ద్వయం లేకుండానే బరిలోకి దిగనుండటం గమనార్హం.

2011లో వెస్టిండీస్‌తో మ్యాచ్ ద్వారా తొలిసారిగా భారత టెస్టు జట్టులో అరంగేట్రం చేసిన విరాట్.. 14 ఏండ్ల సుదీర్ఘ కెరీర్‌లో శతాధిక (123) టెస్టులు ఆడి 46.85 సగటుతో 9,230 పరుగులు చేశాడు. ఈ క్రమంలో కోహ్లీ 30 శతకాలు, 31 అర్ధ శతకాలు సాధించాడు. కోహ్లీ ఖాతాలో ఏడు ద్విశతకాలుండగా అత్యధిక స్కోరు 254 నాటౌట్‌గా ఉంది. బ్యాటర్‌గానే గాక సారథిగానూ అతడు సూపర్ హిట్.

నాయకుడిగా కోహ్లీ టీమిండియాను 68 టెస్టులలో నడిపించాడు. కోహ్లీ సారథ్యంలో భారత జట్టు 68 టెస్టులాడి ఏకంగా 40 విజయాలు సాధించింది. 2024-25 బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలో భాగంగా జనవరిలో ఆస్ట్రేలియాతో సిడ్నీ వేదికగా ఆడిన టెస్టే ఆఖరిది. గతేడాది టీ20 ప్రపంచకప్ ముగిసిన తర్వాత పొట్టి ఫార్మాట్ నుంచి తప్పుకొన్న కోహ్లీ.. తాజాగా టెస్టులకూ గుడ్‌బై చెప్పాడు. ఈ రెండు ఫార్మాట్ల నుంచి వైదొలిగినా కోహ్లీ.. ప్రపంచ క్రికెట్ చరిత్రలో తనకంటూ ఓ పేజీని కల్పించిన వన్డే ఫార్మాట్‌లో మాత్రం కొనసాగనున్నాడు.



### రిటైర్మెంట్‌పై కోహ్లీ ప్రకటన సారాంశం..

'14 ఏండ్ల క్రితం తొలిసారి ఈ నీలి రంగు క్యాప్‌ను ధరించా. ఈ ఫార్మాట్ నన్ను ఇక్కడిదాకా తీసుకెళు _ందని నేను ఊహించలేదు. ఇది నన్ను పరీక్షించింది. తీర్చిదిద్దింది. జీవితానికి సరిపడా పాఠాలను నేర్పించింది. తెల్ల జెర్సీలో ఆడటం వ్యక్తిగతంగా నాకు ఎంతో ప్రత్యేకమైంది. సుదీర్ఘమైన రోజులు, నిశ్శబ్ద ఆటతీరు ఎవరికీ కనిపించని చిన్న చిన్న క్షణాలు ఎల్లకాలం నాతోనే ఉంటాయి. అటువంటి ఈ ఫార్మాట్ నుంచి వైదొలగడం అంత తేలిక కాదు. కానీ నా నిర్ణయం సరైందే అనిపిస్తున్నది.ఈ ఫార్మాట్ కోసం నేను ఎంతో ఇచ్చా. అదీ నాకు అంతకంటే ఎక్కువే తిరిగిచ్చింది. మనస్ఫూర్తిగా, పూర్తి కృతజ్ఞతా భావంతో ఈ ఫార్మాట్ నుంచి వైదొలుగుతున్నా. క్రికెట్‌కు, నా తోటి ఆటగాళ్లకు, నా ప్రయాణాన్ని సుదీర్ఘకాలం కొనసాగించేలా తోడ్పడిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు. నా టెస్టు కెరీర్ సంతృప్తికరం. ఇక సెలవు' అంటూ భావోద్వేగ లేఖతో కోహ్లీ ఈ ఫార్మాట్‌కు వీడ్కోలు పలికాడు.



## 'కష్టమే... కానీ సరైన నిర్ణయమే'

### టెస్టులకు కోహ్లీ వీడ్కోలు

న్యూఢిల్లీ: విరాట్ కోహ్లీ తన మనసులో మాటకే కట్టుబడ్డాడు... టెస్టు క్రికెట్ నుంచి తప్పుకోవాలనుకున్న తన నిర్ణయంపై ఎలాంటి పునరాలోచన చేయలేదు... అతడిని ఒప్పించేందుకు భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) చేసిన ప్రయత్నాలు సఫలం కాలేదు. టెస్టుల నుంచి రిటైర్ అవుతున్నట్లు కోహ్లీ సోమవారం అధికారికంగా ప్రకటించాడు. భారత టెస్టు క్రికెట్‌లో అత్యుత్తమ బ్యాటర్లలో ఒకడిగా, సారథిగా తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న అతను 14 ఏళ్ల కెరీర్‌కు గుడ్‌బై చెప్పాడు. ఇంగ్లండ్‌తో ఐదు టెస్టుల సిరీస్ కోసం త్వరలోనే టీమ్‌ను సెలక్టర్లు ప్రకటించనున్న నేపథ్యంలో తన రిటైర్మెంట్ సమాచారాన్ని ముందుగానే బీసీసీఐకి తెలియజేయడం సరైందని విరాట్ భావించాడు. ఈ నిర్ణయం తీసుకోవడం కష్టంగానే అనిపిస్తున్నా అది సరైందేనని అతను పేర్కొన్నాడు. 2011 జూలైలో కింగ్‌స్టన్ వేదికగా వెస్టిండీస్‌తో తన తొలి టెస్టు ఆడిన కోహ్లీ... 2025 జనవరిలో సిడ్నీలో ఆస్ట్రేలియాతో చివరి టెస్టు మ్యాచ్ ఆడాడు. గత ఏడాది వరల్డ్ కప్ విజయం తర్వాత టి20 ఫార్మాట్ నుంచి రిటైర్ అయిన కోహ్లీ ఇకపై వన్డేల్లోనే కొనసాగనున్నాడు. గత మంగళవారం రోహిత్ శర్మ టెస్టులకు రిటైర్మెంట్ ప్రకటించగా, ఆస్ట్రేలియా సిరీస్ మధ్యలోనే స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ తప్పుకోవడంతో తక్కువ వ్యవధిలో ముగ్గురు భారత సీనియర్లు ఈ ఫార్మాట్ నుంచి నిష్క్రమించినట్లయింది.

**ఎందుకీ వెనకడుగు?**

రోహిత్ టెస్టులకు గుడ్‌బై చెబితే పెద్దగా ఆశ్చర్యం అనిపించలేదు గానీ ఇప్పుడు కోహ్లీ అనూహ్యంగా రిటైర్మెంట్ అనేశాడు. నిజానికి సవాళ్లను ఎదుర్కొనేందుకు కోహ్లీ ఎప్పుడూ సిద్ధంగా ఉంటాడు. కీలకమైన ఇంగ్లండ్ పర్యటన కోసం అతను కూడా సన్నద్ధమైనట్లు కనిపించింది. ఆస్ట్రేలియా టూర్ ముగిసిన తర్వాత ఐపీఎల్ ఆరంభానికి ముందు తన టెస్టు బ్యాటింగ్ లోపాలను సరిదిద్దుకునేందుకు ఎర్ర బంతితో సంజయ్ బంగర్ పర్యవేక్షణలో అతను తీవ్రంగా సాధన చేయడాన్ని బట్టి చూస్తే ఇప్పటికిప్పుడు టెస్టుల నుంచి తప్పుకోడని అర్థమైంది. అతని అద్భుతమైన ఫిట్‌నెస్ ఒక కారణం కాగా, ఇంగ్లండ్‌లో తన అనుభవంతో జట్టుకు మార్గదర్శిగా నిలిచే సత్తా అతనిలో ఉంది. రిటైర్మెంట్‌పై సరైన కారణంగా బయటికీ ఎవరికీ తెలియకపోయినా... వేర్వేరు కారణాలు అతడిని రిటైర్మెంట్ వైపు నడిపించాయి. తాను ఆశించినప్పుడు టెస్టు కెప్టెన్సీ మళ్లీ ఇవ్వకపోవడంతో నిరాశకు గురయ్యాడనని చెబుతున్నా... నాయకత్వం లేకపోతే ఆడలేనని చెప్పే తక్కువ స్థాయి కాదు అతనిది. జట్టు కోసం వంద శాతం శ్రమించే అతనికి ఇది పెద్ద విషయం కాదు. అయితే ప్రస్తుత స్థితిలో కొన్ని అంశాలు అతను తప్పుకోవడానికి కారణంగా కనిపిస్తున్నాయి. ఇంగ్లండ్ సిరీస్‌తో కొత్తగా 2025%-%27 వరల్డ్ టెస్టు చాంపియన్‌షిప్ సైకిల్ మళ్లీ మొదలవుతోంది.

## 17న ఐపీఎల్ పునఃప్రారంభం



### ఆరు వేదికల్లో 17 మ్యాచ్‌లు

### హైదరాబాద్‌కు దక్కని అవకాశం

ముంబై: క్రికెట్ అభిమానులకు శుభవార్త! భారత్, పాకిస్థాన్ మధ్య యుద్ధ వాతావరణం నేపథ్యంలో అర్థాంతరంగా ముగిసిన ఐపీఎల్ పునః ప్రారంభానికి వేళయైంది. ఇరు దేశాల మధ్య పరిస్థితులు ఒకింత సద్దుమణిగిన వేళ భారత క్రికెట్ నియంత్రణ మండలి(బీసీసీఐ) సోమవారం అత్యవసరంగా సమావేశమై ఐపీఎల్ తదుపరి షెడ్యూల్‌ను ఖరారు చేసింది. కేంద్ర ప్రభుత్వం, సెక్యూరిటీ ఏజెన్సీలు, ఫ్రాంచైజీలతో కలిసి సుదీర్ఘంగా చర్చించిన బీసీసీఐ లీగ్‌లో మిగిలిన మ్యాచ్‌లకు సంబంధించి కీలక నిర్ణయం తీసుకుంది. మిగిలిన 17 మ్యాచ్‌ల కోసం దేశంలో ఆరు వేదికలను ఖరారు చేసింది. ఇందులో బెంగళూరు, ముంబై, లక్నో, జైపూర్, ఢిల్లీ, అహ్మదాబాద్ ఉన్నాయి. ఈనెల 17వ తేదీన రాయల్ చాలెంజర్స్ బెంగళూరు(ఆర్‌సీబీ), కోల్‌కతా నైట్‌రైడర్స్(కేకేఆర్) మధ్య బెంగళూరులో జరిగే మ్యాచ్‌తో ఐపీఎల్ సందడి మళ్లీ మొదలు కానుంది.ఈ క్రమంలో రెండు ఆదివారాలు లీగ్‌లో డబుల్ హెడర్ మ్యాచ్‌లు జరుగనున్నాయి. ఆరు వేదికల్లో హైదరాబాద్‌కు చోటు దక్కలేదు. లీగ్ షెడ్యూల్ ప్రకటించిన బీసీసీఐ..మే 29 నుంచి క్వాలిఫయర్-1తో మొదలయ్యే ప్లేఆఫ్స్ వేదికలను మాత్రం ఇంకా ఖరారు చేయలేదు. మే 30న ఎలిమినేటర్, జూన్ 2న క్వాలిఫయర్-2, జూన్ 3న ఫైనల్ జరుగనున్నాయి. రానున్న అంతర్జాతీయ సిరీస్‌ల షెడ్యూల్‌ను దృష్టిలో పెట్టుకుని బీసీసీఐ ఐపీఎల్ పూర్తి చేసేందుకు తొందరపడుతున్నట్లు తెలుస్తున్నది. జూన్ 20 నుంచి ఐదు టెస్టుల సిరీస్ కోసం టీమ్ఇండియా..ఇంగ్లండ్‌కు బయల్దేరాల్సి ఉంది. ఇదిలా ఉంటే భారత్, పాక్ పరిస్థితులు అదుపులోకి వచ్చిన వేళ లీగ్‌లో విదేశీ ప్లేయర్ల ప్రాతినిధ్యంపై ఇంకా స్పష్టత రావాల్సి ఉంది.

GHMC hmda Growing Global TS-bPASS

MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com



SRI SWAMI ASSOCIATES
ARCHITECTS•ENGINEERS•SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments
GHMC, HMDA, DTCP, TS-bpass, Layout, Building Permissions

వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.

H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035

Mob : 9393929595

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. APTEL/2012/45151.